తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం

16 ఆగష్టు 2026

పేజీలు : 8

Follow :



## పేదలకు నాణ్యమైన సన్నబియ్యం

- అర్హులందరికీ రేషన్ కార్డులు
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు
- పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు
- సన్న బియ్యం పథకం దుర్వినియోగం కాకుండా చర్యలు
- 116 కులాంతర వివాహ జంటలకు రూ.2.లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహకం పంపిణీ
- స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణా రావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, అదే సమయంలో అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడం సరికాదని, అవసరం లేని వారు రేషన్ బియ్యం తీసుకోకుండా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మొత్తం 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న 116 జంటలకు రూ. 2.50 లక్షల చొప్పున ప్రోత్సాహక ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుజాత జెండాను ఎగరవేశారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సత్తయ్య, ఎంఈఓ కార్యాలయంలో జి. కృష్ణహరి, సిఐ కార్యాలయంలో సిఐ వెంకటేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌గౌడ్, మాజీ జడ్పిటిసి కార్యాలయంలో చీటి లక్ష్మణ్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సారియా అంజుం, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సొసైటి కార్యాలయంలో సంఘ ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, కాంగ్రెస్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ ఎనగందుల నర్సింలు, మండల గౌడ సంక్షేమ సంఘంలో సంఘ అధ్యక్షుడు గంట కార్తీక్ గౌడ్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్, జ్యోతిబాపూలే బిసి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్‌లు జెండాను ఎగరవేయించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లాలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి.. వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, పోలీస్,మున్సిపల్,గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**శకటాల ప్రదర్శన..**

వ్యవసాయ,ఉద్యానవన శాఖ,చేనేత జౌళి శాఖ, మత్స్య శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,పశు సంవర్ధక శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, అగ్ని మాపక శాఖ,ఆర్టీసీ, గృహ నిర్మాణ శాఖ, వార్తా లోపలి పేజీలో

## నిజామాబాద్ అభివృద్ధిలో ముందంజ

- 80 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం
- ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (జనం సాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డతో పాటు గౌరవప్రదమైన జీవనం అందించడమే స్వాతంత్ర్య స్ఫూర్తి అన్నారు. నిజామాబాద్ జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమలవుతున్నాయని తెలిపారు. రైతు భరోసా కింద 2.75 లక్షల మంది రైతులకు రూ. 316.21 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. రైతు బీమా కింద 786 మంది రైతుల కుటుంబాలకు రూ. 39.30 కోట్లు అందించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జిల్లాకు 16,924 ఇళ్లు మంజూరు కాగా 9,624 పూర్తయ్యాయని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 2.72 లక్షల కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు అందుతున్నాయని పేర్కొన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తున్నట్లు వివరించారు. చేయూత పింఛన్ల కింద 2.63 లక్షల మందికి నెలకు రూ. 56.73 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు భారీగా రుణాలు అందించి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, గ్రామీణాభివృద్ధి రంగాల్లోనూ గణనీయమైన ప్రగతి సాధించినట్లు చెప్పారు. విద్యా రంగంలో 94.24 శాతం ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. నాలుగు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రూ. 800 కోట్లతో పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వైద్య రంగంలో ఉచిత డయాగ్నస్టిక్ పరీక్షలు, ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతంగా అందిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, పంచాయతీరాజ్ అభివృద్ధి పనులకు రూ. 809.95 కోట్ల విలువైన 2,846 పనులు మంజూరయ్యాయని చెప్పారు. భూ భారతి కింద వచ్చిన 72,311 దరఖాస్తుల్లో 70,384 పరిష్కరించినట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు మహిళల భద్రతకు షీటీమ్స్ సమర్థంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు సుదర్శన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, ఆగస్టు 15 (జనం సాక్షి):** స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్య్రం లభించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు, దేశ అభివృద్ధి కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర సమరయోధులు చూపిన దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో రక్తదాన శిబిరం



**గోదావరిఖని, ఆగస్టు 15 (జనం సాక్షి):** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జన్మదినం, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని జమా మసీదు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ మైనార్టీ సెల్ కార్యదర్శి మహ్మద్ ముబిన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యురాలు సనా ఫకృద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సనా ఫకృద్దీన్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో ఎంతో మంది ముస్లీంలు పాల్గొని రక్తం చిందించి దేశ ఏర్పాటులో భాగస్వామ్యులయ్యారన్నారు. ఈ రోజు కూడా ముస్లీంలు తమ రక్తాన్ని ఆపదలో ఉన్న వారి కోసం దానం చేయడం అభినందనీయమన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని, ఖబరస్థాన్, ఈద్గా, షాదీఖానాల అభివృద్ధి, ఉర్దూ మీడియం పాఠశాల ఆధునీకరణ పనులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు కమిటీ సదర్ సర్వర్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు ఖాజా నజీమద్దీన్, అబ్దుల్ గఫూర్, తాజ్‌బాబా, ఖాజా అక్రం, ఖాజా సిరాజ్, ఎంఏ హమీద్, ఎండీ షఫి, ఖాజా జుబేర్, మసీద్ కమిటీ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## ఓడేడ్‌లో వాటర్ ప్లాంట్ ప్రారంభం



ముత్తారం, ఆగస్టు 15 (జనంసాక్షి): మండలంలోని ఓడేడ్ గ్రామ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు, గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దాతలు పత్తి దేవేందర్ రెడ్డి, పోతుపెద్ది రాజేష్ రెడ్డి అందించిన సహకారంతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. శనివారం గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అవసరాలను గుర్తించి సహకరించిన దాతలు పత్తి దేవేందర్ రెడ్డి, పోతుపెద్ది రాజేష్ రెడ్డికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా అవసరాల కోసం దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# ప్రజలకు 80వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు: సీపీ

- త్యాగాల ఫలితంగానే స్వేచ్ఛాయుత జీవనం
- ప్రజలు-పోలీసులు సమన్వయంతో సురక్షిత సమాజ నిర్మాణం



**గోదావరిఖని, ఆగస్టు 15 (జనం సాక్షి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గౌరవ వందనాన్ని స్వీకరిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్య్రం సాధించేందుకు ఎందరో స్వాతంత్య్ర సమరయోధులు చేసిన త్యాగాలు, ప్రాణబలిదానాలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛాయుతమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నామని పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర దినోత్సవం ప్రతి భారతీయుడికి ఎంతో ముఖ్యమైన రోజని, బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్య్రం లభించిన ఈ రోజు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన చారిత్రక ఘట్టమని తెలిపారు. స్వాతంత్య్రం అనంతరం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం కూడా అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. అభివృద్ధితో పాటు సమాజంలో సామరస్యం, ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో పోలీసు శాఖ కూడా ప్రజలతో కలిసి పనిచేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణతో పాటు విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. విధుల స్వరూపం, పరిస్థితులు మారుతున్నప్పటికీ పోలీసుల లక్ష్యం ఒక్కటేనని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే పోలీసు శాఖలో చేరామని పేర్కొన్నారు. అదే సేవాభావం, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు, రాష్ట్ర అభివృద్ధికి పోలీసు అధికారులు, సిబ్బంది తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సీపీ విజ్ఞప్తి చేశారు. పోలీసులతో సమన్వయంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు-పోలీసులు సమన్వయంతో ముందుకు సాగితే మరింత సురక్షితమైన, ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారు ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా అన్ని విధాలా కృషి చేస్తామని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, రమేష్, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్, సందీప్, సంధ్య, సీసీ సందీప్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, సీపీఓ, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ భవన్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

### మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛా జీవనం



గోదావరిఖని, ఆగస్టు 15 (జనం సాక్షి): గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్‌లో శనివారం 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రస్ట్ కమిటీ చైర్మన్ నాతరి రాయమల్లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ బొంకూరి మధు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్లు జనగామ శంకర్, గద్దల శశిభూషణ్, పెగడపల్లి నారాయణ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, కోకన్వీనర్ పుల్లూరి మహేందర్, ఎన్టిపిసి టౌన్ అధ్యక్షులు దొమ్మటి శేఖర్, ధర్మారం మండల అధ్యక్షులు కాంపెల్లి జీవన్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, జిలకర రామస్వామి, అల్లి గంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా ఎంపీవో పవన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్

- విధి నిర్వహణలో ప్రతిభకు గుర్తింపు
- ప్రశంసా పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్, జిల్లా పాలనాధికారి



**ముత్తారం, ఆగస్టు 15 (జనంసాక్షి):** విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన ముత్తారం మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) పవన్, ఓడేడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బుర్ర రాజేందర్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో వీరిని ఉత్తమ ఉద్యోగులుగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష చేతుల మీదుగా పవన్, రాజేందర్ ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ పంచాయతీ పాలనలో కీలకంగా వ్యవహరించినందుకు వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. మండల స్థాయిలో పంచాయతీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడంలో ఎంపీవో పవన్, గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు, పంచాయతీ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడంలో కార్యదర్శి బుర్రరాజేందర్ చూపిన చొరవను అధికారులు అభినందించారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న పవన్, రాజేందర్‌ను తోటి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందించడం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్‌లోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం



**మెట్‌పల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):** ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సుజిత్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ పరాయి వలస పాలనను పారదోలి 1947 ఆగస్టు 15న భారతదేశం స్వయంపాలనను సాధించుకుందని తెలిపారు. నిస్వార్థ పోరాట స్ఫూర్తి, దార్శనిక నాయకత్వం, త్యాగంతో కూడిన ప్రజల భాగస్వామ్యమే దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఎండి జాఫర్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్, మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్, కల్లెడ గంగాధర్, పాలేపు షేర్రాజు, బైండ్ల శ్రీకాంత్, గూడసోల్లు ముత్యం రెడ్డి, దసరి మోహన్, పిట్టల వెంకటేష్, పరశురామ్, రెబ్బాస్ మల్లేష్, ఎట్టేం మల్లేష్, మొగిలి రాజేందర్, అల్లబాకాష్, రజాక్, సలీం, సల్మాన్, కనుక దినేష్, షాజబ్, సమీర్ సర్కార్, నవీన్, నల్లపుతూరాజుశ్రీకాంత్, జునైద్, సహీల్, హుజైర్, హర్ష, ఉమర్, విక్కీ, అరవింద్, మహదేవ్ మరియు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ల జేఏసీ పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని, ఆగస్టు 15 (జనంసాక్షి):** ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పెద్దపల్లి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న, మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలుస్తూ 42 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.4,20,000 ఆర్థిక సహాయం అందించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి ఆటో జేఏసీ నాయకులను ఆహ్వానించి, వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమైన విషయమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం వ్యాల్ల హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా ఇన్‌చార్జి అండ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెర్రిపోతుల కుమార్, జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె. జబ్బర్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జేసీ పట్టణాధ్యక్షుడు బురాన్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, నాయకులు యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, మేకల రామస్వామి, నిజాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలు



గోదావరిఖని, ఆగస్టు 15 (జనం సాక్షి): రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి రామగుండం క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చి రాజ్‌ఠాకూర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆయనను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ.. "నా చివరి శ్వాస వరకు రామగుండం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాను. ప్రజల సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. నా జన్మదినం సందర్భంగా నన్ను ఆశీర్వదించేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా క్యాంప్ కార్యాలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగులుగా జి.రాజిరెడ్డి, ఏ.భాస్కర్



**జమ్మికుంట, ఆగస్టు 15 (జనం సాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న మేనేజర్ జి. రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ ఈ సంవత్సరం ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ ఇంటి పన్ను వసూళ్లలో 100 శాతం వసూళ్లు సాధించి, వరుసగా రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడానికి కృషి చేసినందుకు వీరిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. వారి సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందజేయడం పట్ల మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు వీరిని అభినందించారు.

# కోర్టు ఆవరణలో మిఠాయిల పంపిణీ




**గోదావరిఖని, ఆగస్టు 15 (జనంసాక్షి):** రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని కోర్టు ప్రాంగణంలో మిఠాయిలు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో మక్కాన్‌సింగ్ గొప్ప పదవులను అధిరోహించాలని కొప్పుల శంకర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది మున్సిపల్ వర్కర్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మాదాసు శ్రీనివాస్, ముస్కె రవికుమార్, తాజ్ బాబా, సీనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి, సంజయ్ కుమార్, న్యాయవాదులు బోయిన శ్రీనివాస్, గాదె శ్రీలత, రజిత, పోయిల సాగర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉత్తమ సేవలకు గంభీరావుపేట ఎస్సై, కానిస్టేబుల్‌కు ప్రశంస పత్రాలు



**గంభీరావుపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విధుల్లో ఉత్తమ సేవలు అందించిన గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ బాల శ్రీనివాస్‌లకు ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గితె చేతుల మీదుగా ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ బాల శ్రీనివాస్ ప్రశంస పత్రాలను అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు వారి సేవలను గుర్తించి ఈ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు వారిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# సాతారం ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**మల్లాపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** మండలంలోని సాతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కంప్యూటర్ విద్యను అందించడానికి ప్రభుత్వం అందించిన నాలుగు కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను గ్రామ సర్పంచ్ పోతవేని నారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేస్తోందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి భూమేశ్వర్, ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి, వి.డి.సి. చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి, ఏఏపీసీ చైర్మన్ నిఘా శ్యామల, రాజేష్, రమేష్, ఉపాధ్యాయులు అపర్ణ, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గైనిక్ విద్యార్థిగా స్వాతిలహరి



**ముస్తాబాద్, ఆగస్టు 15 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎడబోని మనెమ్మ, ధర్మపురి దంపతుల కుమార్తె స్వాతి లహరి చిన్నప్పటి నుంచి తరగతిలో ప్రథమ స్థానంలో నిలుస్తూ, తల్లి అడుగుజాడల్లో నడుస్తూ ఆమె కలను నెరవేర్చాలనే సంకల్పంతో పట్టుదలగా ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలనే తన లక్ష్యాన్ని నెరవేర్చింది. ప్రస్తుతం విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాలలో గైనకాలజీ మూడో సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తోంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కళాశాల హెచ్ఓడీ కేశవ చంద్ర, ప్రొఫెసర్ కరుణావతి చేతుల మీదుగా బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్ (యోగ్యత కలిగిన విద్యార్థి)గా ప్రశంసా పత్రం అందుకున్నట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా స్వాతి లహరిని పలువురు అభినందించారు.

## ఐఓసీ ఇందిరమ్మ కాలనీలో ఘనంగా జెండా ఆవిష్కరణ



**అంతర్గాం, ఆగస్టు 15 (జనం సాక్షి):** ఐఓసీ ఇందిరమ్మ కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ్ముడు సింగారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, దేశభక్తి భావాలను ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గ రాజేందర్, దుర్గా దిలీప్, చారి బాబు, సుశాంత్, బాలు మురళి, శివ, బళ్ళు, బగురు, గంగు, జ్ఞానేశ్వర్, హుతాసన్, రాజు, చంద్రశేఖర్, లలిత్ మరియు కాలనీ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తుప్పుపట్టిన గోదాం షేటర్.. పిచ్చిమొక్కలతో నిండిన ఆవరణ



**ముత్తారం, ఆగస్టు 15 (జనంసాక్షి):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయ ఆవరణలో నిర్మించిన గోదాం నిర్లక్ష్యానికి గురవుతోంది. గోదాంకు ఏర్పాటు చేసిన షేటర్, తలుపులు తుప్పుపట్టి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. . షేటర్‌పై తుప్పు పట్టడంతో పాటు గోడల వెంట కూడా మొక్కలు అల్లుకుపోయాయి. పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచకపోవడంతో పాములు, విషపురుగులు సంచరించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదాం నిర్మాణం కోసం వెచ్చించిన ప్రజాధనం వృథా కాకుండా అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. గోదాం షేటర్, తలుపులకు మరమ్మతులు చేపట్టి, ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి, గోదాంను రైతుల అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహాత్ముల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

**మెట్‌పల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):** ఎందరో మహాత్ములు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితమే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవమని టీయూడబ్ల్యూజే--ఐజేయూ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి పోరాట స్ఫూర్తి, దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, గౌరవం లభించేలా సమాజ నిర్మాణానికి కృషి చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజలకు--ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాత్ముల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యత, శాంతి, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, బొల్లం రాజు, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, శశి కుమార్, అమ్ముల ప్రవీణ్, సమీర్ అలీ, తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మనుగడకు అధికారులు, కార్మికులు బాధ్యతతో పనిచేయాలి

**8వ కాలనీ, ఆగస్టు 15 (జనం సాక్షి):** 79 వసంతాలు పూర్తిచేసుకుని 80వ వసంతంలోకి అడుగుపెడుతున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిట్ ఇంక్లైన్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-2 జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, శ్రీమతి కరుణశ్రీ లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ 80వ వసంతంలోకి అడుగుపెట్టడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్జీ-2 అధికారులు, కార్మికులు, ప్రభావిత ప్రాంత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని, పోటీ ప్రపంచంలో సంస్థ మనుగడ సాధించాలంటే అధికారులు, కార్మికులు 'సింగరేణి సంస్థ నాది' అనే సంకల్పంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచే విధంగా ప్రతి ఒక్కరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఆర్జీ-2 పరిధిలో సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ



సాధించాలని అన్నారు. ఇప్పటికే నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి ఉత్పత్తి సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. లక్ష్య సాధనకు సహకరిస్తున్న అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, కార్మిక నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌టీపీసీ రామగుండం అండ్ తెలంగాణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, ఆగస్టు 15 (జనంసాక్షి):** ఎన్‌టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పీటీఎస్ టౌన్‌షిప్‌లోని ఎంజీ స్టేడియంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్అండ్‌టీ) చంద్రకుమార్ సమంత, ప్రెసిడెంట్ దీప్తి మహిళా సమితి రాఖీ సమంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం పుష్పాంజలి సమర్పణతో ప్రారంభమై, అనంతరం వందే మాతరం గీతాలాపన, జాతీయ పతాకావిష్కరణ, సీఐఎస్ఎఫ్ సిబ్బంది త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ గీతాలాపన, సీఐఎస్ఎఫ్ ఫైర్ విభాగం ఆధ్వర్యంలో త్రివర్ణ ప్రదర్శన, టౌన్‌షిప్ సెక్యూరిటీ, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్ల చారిత్రక పరేడ్ కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిలిపాయి. సమావేశంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యం, బాధ్యత, దేశ నిర్మాణ విలువలను నిలబెట్టేందుకు కృషి చేయాలని సూచించారు.

## ఉత్తమ ప్రతిభకు గన్నేరువరం అధికారులకు అవార్డులు



**గన్నేరువరం, ఆగస్టు 15 (జనంసాక్షి):** కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గన్నేరువరం తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఏపీఎం శ్రీనివాస్‌లకు మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వి. భాస్కర్ రెడ్డికి మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాన్ని అందజేశారు.

## శ్రావణ శుక్రవారం శ్రీవారి పల్లకి ఊరేగింపు



**8వ కాలనీ, ఆగస్టు 15 (జనంసాక్షి):** శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ఎయిట్ ఇంక్లైన్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి పల్లకి ఊరేగింపును ఆలయ నిర్వాహకులు శుక్రవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన చారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో అధిష్ఠింపజేసి ఆలయ పరిసరాల్లో భక్తుల మధ్య పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని. భక్తుల గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా అర్చకులు గోవర్ధన చారి మాట్లాడుతూ, శ్రావణ మాసంలో శ్రీవారికి పల్లకి ఊరేగింపు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భగవంతుని ఆశీస్సులతో భారతదేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# గన్నేరువరం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గన్నేరువరం, ఆగస్టు 15 (జనంసాక్షి): గన్నేరువరం మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఇప్ప నరేందర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి. నరేందర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సురేందర్, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ కే. రామయ్య, పశు వైద్యశాలలో జూనియర్ వెటర్నరీ అధికారి స్వప్న, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి మండల సమైక్య భవనంలో అధ్యక్షురాలు బొమ్మడి శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే గన్నేరువరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రంగనవేణి లచ్చినర్సు, ఖాసీంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కర్నే చంద్రయ్య, మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ భవనంలో బొడ్డు బాలయ్య, గౌడ సంఘం భవనంలో మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, పద్మశాలి సంఘం భవనంలో తెల్ల రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ చైర్మన్, లయన్స్ భవనం ట్రస్ట్ చైర్మన్ గంప వెంకన్న హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం ఈరోజు స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని



అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖాసీంపేట గ్రామ ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య, జంగపల్లి గ్రామ ఉప సర్పంచ్ మాంకాళి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్, చాకలివానిపల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు కూన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దొగ్గల ప్రదీప్, కూన కోమరయ్య, బీజేపీ నాయకులు మచ్చ బాలరాజు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సందవేణి ప్రశాంత్ యాదవ్, పుల్లెల జగన్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం



**ఇల్లంతకుంట, జూలై 15 (జనంసాక్షి):** ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వుట్కూరి వెంకట రమణ రెడ్డి, వైస్ చైర్మన్ యాస తిరుపతి, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లకు ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వుట్కూరి వెంకట రమణ రెడ్డితో పాటు నూతన డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. చైర్మన్ వుట్కూరి వెంకట రమణ రెడ్డి, వైస్ చైర్మన్ యాస తిరుపతి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో పీఏసీఎస్ మరింత అభివృద్ధి చెంది రైతులకు అండగా నిలుస్తూ మెరుగైన సేవలు అందించాలని సర్పంచ్ మామిడి రాజు కోరారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ పీఏసీఎస్‌ను విజయవంతంగా ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు.

# గీతన్నల హామీల అమలుకు చైతన్యయాత్ర

కరీంనగర్ టౌన్, ఆగస్టు 15, ( జనం సాక్షి): గీత కార్మికుల సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 'అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర' శనివారం కరీంనగర్‌కు చేరుకుంది. ఆగస్టు 2న మానకొండూరులో ప్రారంభమైన ఈ యాత్ర ఆగస్టు 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ముగియనుంది. కరీంనగర్ గీతా భవన్ చౌరస్తాలో జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అధ్యక్షతన యాత్రకు ఘన స్వాగతం పలికారు. గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతామని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని, ఆ మొత్తాన్ని నెల రోజుల్లోనే చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినా హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని అన్నారు. వృత్తిలో ప్రమాదాలకు గురైన గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించాల్సిన సుమారు రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని రమణ కోరారు. 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా దరఖాస్తులు స్వీకరించకపోవడం సరికాదన్నారు. గీత కార్మికులు ప్రభుత్వం వద్ద కొత్తగా ఏమీ కోరడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని స్పష్టం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన సుమారు 2.30 లక్షల మంది గీత కార్మికులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 30 వేల మందికే రక్షణ కవచాలు అందాయని తెలిపారు. వృత్తిలో కొనసాగుతున్న ప్రతి




కార్మికుడికి వెంటనే రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల జీవనోపాధికి కీలకమైన తాటి, ఈత చెట్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలని వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి కల్లుగీత సహకార సంఘానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాలను పెంచాలని కోరారు.ఎ. నందనంలోని నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని, బడ్జెట్‌లో నీరా కోసం కేటాయించిన రూ.25 కోట్లు, గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించిన రూ.67 కోట్లను వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సమస్యలు ఒక్కరోజులో పరిష్కారమయ్యేవి కావని, ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చైతన్య బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.

## రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి



**బోయిన్‌పల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):** కొరెం సింగిల్ విండో చైర్మన్‌గా వన్నెల మమత రమణారెడ్డి నియమితులైన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం చైర్మన్‌తో పాటు నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా సేవలందించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. సింగిల్ విండో ద్వారా రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, సర్పంచ్ జంగం అంజయ్య, ఉపసర్పంచ్‌లు కందుల గంగారెడ్డి, గుడిసెల తిరుపతి, నాయకులు నాగుల వంశీ, కొలుపుల ప్రవీణ్, గంగాధర లక్ష్మణ్, మడ్లపల్లి గంగయ్య, అమ్మిగల్ల గోపాల్, సత్యనారాయణ రెడ్డి, ఏండి బాబు, మంద వెంకటేష్, శేఖర్ రెడ్డి, కరుణాకర్, నేరెళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ముత్యాల జగన్ రెడ్డి



**గన్నేరువరం, ఆగస్టు 15 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను బిజెపి మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పరామర్శించి తన వంతు సహాయం చేసి భరోసా కల్పించారు. వారితో పాటు మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విలాసాగరం రామచంద్రం, బిజెపి మండల ఉపాధ్యక్షుడు గాలిపల్లి శంకర్, గుండా రాజేశ్వర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు విలాసాగరం రాయమల్లు, కొంకటి రవి, మడికంటి స్వామి, దొమ్మాటి రాజేందర్, పేరం రాజ్ కుమార్, దొగ్గల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో వివిధ మోర్చాల అధ్యక్షుల ఎన్నిక



ఇల్లంతకుంట జూలై 15(జనంసాక్షి):శనివారం రోజున భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షునిగా మంత్రి అరుణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా మారవేణి దివ్య, దళిత మోర్చా మండల అధ్యక్షులుగా కొమ్ము హరికృష్ణను ఎన్నుకోవడం జరిగింది.

## వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న వాగ్దేవి విద్యాలయ చిన్నారులు




రాయికల్ ఆగస్టు15 (జనం సాక్షి) :రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని వాగ్దేవి విద్యాలయంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారులు, వివిధ వేషధారణలతో ప్రత్యేక ఆకరణగా నిలిచారు. పిల్లల తల్లిదండ్రులు చిన్నారులను, భరతమాత, తెలంగాణ తల్లి ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, గాంధీజీ, డాక్టర్. బిఆర్ అంబేద్కర్, వేషధారణలతో ముస్తాబు చేసి మురిసిపోయారు.

## అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనంద్ జన్మదిన వేడుకలు




కరీంనగర్ టౌన్, ఆగస్టు 15, ( జనం సాక్షి)తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనంద్ జన్మదిన వేడుకలను తెలంగాణ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అంబేడ్కర్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చంటి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేడ్కర్ సంఘం బలోపేతం కోసం ఇరుగురాల ఆనంద్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. సంఘాన్ని ప్రజల్లోకి మరింత విస్తరించేందుకు ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇరుగురాల ఆనంద్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సంఘం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఇరుగురాల ఆనంద్‌కు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు చంటి మహేష్, లంక మనోజ్, సాయితేజ, అంజద్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**రామగిరి,ఆగస్టు15 (జనంసాక్షి:)** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన గ్రామాన్ని నిర్మించడమే నిజమైన దేశభక్తికి నిదర్శనమని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఉపసర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. జాతీయ జెండాకు వందనం చేసి ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 జనం సాక్షి:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, జీవనశైలి వ్యాధులు , క్షయ వ్యాధి,వ్యాధి నిరోధక టీకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రత, నీటి ట్యాంకులను వారానికోసారి తప్పకుండా శుభ్రం చేస్తూ ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ కలిసిన క్లోరినేషన్ వాటర్ ని తాగాలని, నీటి నిల్వలను తొలగించాలని, కాలి ప్లాట్లు, మురికినీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ ను వదలాలని, డెంగీ వ్యాధి వచ్చిన ఇంటి చుట్టూ 50 ఇళ్లలో పైరత్నం స్ప్రే చేయాలని, 100 ఇళ్ల వరకు టెమిపాస్ స్ప్రే చేయాలనీ, ఇంటింటికి జర సర్వేను నిర్వహించి, ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలన్నారు. ప్రతిరోజు రక్త పరీక్షలను నిర్వహించాలన్నారు. యాంటీ లార్వల్ స్ప్రేను, ఫాగింగ్ ను నిర్వహించాలన్నారు. డెంగీ సోకిన వారి దగ్గర అసలు ద్రవ ఆహారాలను తరచుగా తీసుకోవాలని, పారాసెటమాల్ మాత్రలు వేసుకుంటూ విశ్రాంతి తీసుకోవాలన్నారు, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజల్లో పాఠశాలలో, కళాశాలలో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. నీటి కాలుష్యం వల్ల వ్యాపించే వ్యాధులను నీటి పరీక్ష కిట్లను ఉపయోగించి నీటి నాణ్యతను పరీక్షించాలన్నారు తద్వారా టైపాయిలు డయేరియా అతిసారా కలరా మొదలగు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పడాలన్నారు, క్షయ వ్యాధిగ్రస్తుల కోసం నిర్వహించే క్షయ నిర్ధారణ పరీక్షలను ప్రజలు వినియోగించుకోనేలా చూడాలని, క్షయ వ్యాధిగ్రస్తులు 6 నెలల చికిత్స కోర్సును వాడాలన్నారు, జీవనశైలి వ్యాధుల్లో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారిని హైపర్ టెన్షన్ మధుమేహం క్యాన్సర్ కోసం నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి అన్నారు, పరీక్షల కోసం పెండింగ్లో ఉన్న వారందరినీ పరీక్షించి ఎమ్మా లాగిన్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చికిత్స తీసుకుంటున్న వారందరినీ లైన్ లిస్టు ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల ద్వారా నియంత్రించే వ్యాధులను టీకాలు తీసుకోవడం ద్వారా నియంత్రించవచ్చు అన్నారు. అనుమానిత కేసులైన ఏ ఎఫ్ పి, మీజిల్స్ శాంపుల్స్ ను సేకరించి పంపించాలన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో డిటిసి ఓ డాక్టర్ దేవి నాగేశ్వరి, పి ఓ డి టి డాక్టర్ అంజన, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్రావ్య, డిస్టిక్ ఫార్మసీ సూపర్వైజర్ నారాయణ, హెచ్ఈఈవో జహీద్ ఆఫీస్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు వివిధ పీహెచ్సీల సిహెచ్ ఓలు, హెచ్ ఈ లు, హెచ్ ఇ ఓ లు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వీణవంక లో ఘనంగా ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

**వీణవంక ఆగస్టు15(జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు 38వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్వర్యంలో వీణవంక మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి,స్వీట్లు,పండ్లు పంపిణీ చేసి,టపాసులు కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఇలాంటి మరో ఎన్నో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు.వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని వారన్నారు. హుజురాబాద్ నియోజవర్గ ప్రజలకు మరిన్ని రెట్టింపు సేవలు చేయాలని కోరారు.వారికి రాష్ట్రంలో ప్రజలకు సేవ చేయడానికి మరిన్ని పదవులు చేపట్టాలని అన్నారు.అనంతరం



మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రణవ్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,వావినిల సత్యనారాయణ,పంజాల సతీష్ గౌడ్, సర్పంచులు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,జడల శ్రీకాంత్,అందే శ్రీమతి కుమార్, డైరెక్టర్లు మాదాసి సునీల్,ఎండి రషీద్, నల్లగొని సతీష ్,శ్రీపతి రెడ్డి,నాయకులు మేకల ఎల్లారెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి, రామకృష్ణ,మేక వీరయ్య,అడిగోప్పల సంపత్,రాజేందర్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,జూనుతుల మధుకర్ రెడ్డి,పర్లపల్లి రమేష్,ఉపేందర్ రెడ్డి, ఎండి రజాక్,మోటం శ్రీనివాస్,చదువు జైపాల్ రెడ్డి,తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడిఆగస్టు15(జనంసాక్షి):** చిగురుమామిడి మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి.మండలంలోని ప్రతి వీధి,కూడలి మువ్వ న్నెల జెండాల రెపరెపలతో దేశభక్తి భావాన్ని చాటాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశా లల విద్యార్థులు వివిధ రకాల జాతీయ నాయకుల వేషధారణల్లో ప్రదర్శించిన ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు,రాజకీయ పార్టీల ఆఫీసుల్లో జాతీయ జెండాను ఆయా విభాగాల అధికారులు,నాయకులు ఘనంగా ఆవిష్కరి ంచారు .తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆ ర్ఓ కనకయ్య ,ఎంపీడీవో కార్యాలయంలో జగ న్మోహన్ చారి,పోలీస్ స్టేషన్ ల్లో ఎస్సై జగదీ శ్వర్,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో తాటిపెల్లి పూర్ణచందర్ రెడ్డి లు జాతీయ



జెండాలను ఎగురవేశారు.రాజకీయ పార్టీల కార్యాలయాల్లో సంబరాలు అంబరాన్నంటాయి.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు అందే సురేష్,బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.మండలంలోని మొత్తం 17గ్రామాల్లో సర్పంచులు,అధికారులు,ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.

## ఆర్ జి త్రీ ఏపిఏ ఏరియాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




రామగిరి ఆగస్టు 16జనం సాక్షి ):ఎంతోమంది వీరుల బలిదానాలు, త్యాగాల వలన భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిందని ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో స్థానిక జి.ఎం.కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలకు ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన ఏరియా ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగఫలంతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే గాక తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పరిశ్రమగా, తెలంగాణకు మణిహారంగా సింగరేణి సంస్థ విరాజిల్లుతుందని, అలాగే మన రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ తగినంత బొగ్గును అందించడమేకాకుండా థర్మల్, సోలార్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తుందని కొనియాడారు .ఉద్యోగులందరి సమిష్టి కృషితో ఆర్.జి-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధిస్తున్నమన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పరిసర గ్రామాల ప్రజల కోసం ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు లక్ష్యాలు, ప్రణాళికలకు అనుగుణంగా వారి వారి స్థాయిలో విధులను సక్రమంగా నిర్వహిస్తూ, సమిష్టిగా సింగరేణి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతతో పని చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తమ వంతు కృషిచేసి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ విధులు నిర్వహించిన సెక్యూరిటీ విభాగం ఉద్యోగులకు పారితోషికం తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే మెడికల్ విభాగం లో ఉత్తమ సేవలు అందించిన వారిని సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, యం .రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు శ్రీమతి తిరుమల, శ్రీమతి వెంకట లక్ష్మీ, ఎస్వోటుజీఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, దూప్ సింగ్, ప్రాజెక్ట్ అధికారులు జె.రాజశేఖర్, జి.శంకర్, కె.జనార్దన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, తో పాటు ఇతర వివిధ విభాగాల, గనులు, విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, పిట్ సెక్రెటరీలు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రామగిరి జనం సాక్షి :రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీలో 80 వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పి.వి.రావు గ్రామ పంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరించి, తదనంతరం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో, రత్నాపూర్ యాదవ సంఘం భవనం వద్ద, రైతు వేదిక వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు బుర్రి శ్యామ్, సెక్రెటరీ గంగుల సంతోష్, ఏఈఓ గుడికందుల అరవింద్, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక- ప్రశాంత్, వార్డు సభ్యులు వార్డు సభ్యులు పబ్బ ప్రవంతివెంకటేష్, జక్కుల పద్మచందన్, కెక్కర్ల ఉషఅశోక్, కలవేన రవి, కండె సాహితీ-పోశం, బత్తుల రాజమణి-రమేష్, జుట్టు యశోద, కండె లక్ష్మి-గట్టయ్య, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, నాయకులు దుబ్బాక సత్యారెడ్డి, బొంగురాల రవి,చంద్రుపట్ల ప్రతాప్ రెడ్డి,కేశవేన మల్లేష్, సందవేన కుమార్, బోగి సతీష్, సోమారపు కనకయ్య, దాసరి మల్లి, జక్కుల రాజయ్య, అమరగొండ శ్రీనివాస్, దాసరి సుమన్, కొండు అంజన్న, దాసరి సుమన్, మేకల శ్రీనివాస్, ఎలుక గట్టయ్య, పబ్బ మొగిలి, ధర్ముల రాజయ్య, మేడగొండ తిరుపతి, జక్కుల రాజేష్, కనవేన అనిల్, డా.రాఘవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు తొగరు పాపమ్మ, ఆశా వర్కర్లు గద్దం సునీత, మేడ స్వరూప, అంగూరి విజయలక్ష్మి, పంజా శాంత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు దక్కిన గౌరవం



ఎద్ద కొడప్గల్ ఆగస్ట్ 15 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అంకితభావంతో సేవలు అందించటంతో పలు శాఖల అధికారులు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, వైద్యుడు ఉమాకాంత్, జీపిఓ శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాయిలు ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారాలను దక్కించుకున్నారు. శనివారం కామారెడ్డిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు, ప్రశంసా పత్రాలను పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించినందుకు సంతోషంగా ఉందని, తోటి ఉద్యోగుల మండల ప్రజల సహకారంతోనే ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనట్లు తెలిపారు. ఈ పురస్కారాలు చిరస్మరణీయ గుర్తింపులని, భవిష్యత్తులో ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తామని తెలిపారు. ఉత్తమ ఉద్యోగులకు తోటి ఉద్యోగులు, సిబ్బంది, అభి మానులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సైదాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి ) మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యవసాయ కార్యాలయం, పోలీస్‌స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మండల మహిళా సమాఖ్య, పశు వైద్యశాల,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు,ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం వచ్చిందని అన్నారు. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి వెన్నంపల్లి ప్యాక్స్ అధ్యక్షులు బిల్లా వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పైడిమల్ల తిరుపతి గౌడ్ పైడిపల్లి రవీందర్ గౌడ్ మాజీ సర్పంచ్ కొమురయ్య

## దివ్యాంగుడికి బ్యాటరీ తో నడిచే ట్రైసైకిల్ అందజేత



కమాన్‌పూర్, ఆగస్టు 15, ( జనంసాక్షి) : ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలన్న సంకల్పంతో ఐదుగురు దాతలు ముందుకు వచ్చారు. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు పొన్నం సదానందం కు రూ.37 వేల విలువైన బ్యాటరీ తో నడిచే ట్రైసైకిల్‌ను విరాళంగా మండల కేంద్రంలో అందజేశారు. ఫణి రామ్ వులిసి, శేఖర్ దొడ్డి, సతీష్ కోలేటి, రంజిత్ అల్లంపల్లి, చందు పసునూరి కలిసి ఈ సహాయాన్ని అందించారు. ఈ మోటరైజ్ ట్రైసైకిల్‌ను శుక్రవారం కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ, తెలంగాణ స్టేట్ రైస్ మిల్స్ ఉపాధ్యక్షుడు కోలేటి మారుతి , ప్యాక్స్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, సర్పంచ్ రంగు సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు చేతుల మీదుగా అందజేశారు. సదానందంకు ఈ వాహనం స్వయంగా ప్రయాణించేందుకు ఇంతగానో ఆసరాగా నిలుస్తుంది. దాతల సేవాభావాన్ని వారు ఈ సందర్భంగా ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య వేడుకల్లో పాత్రికేయులకు ఘన సన్మానం

**మేడిపల్లి,ఆగస్టు 15 (జనంసాక్షి):**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో గత 36 సంవత్సరాలుగా విద్యా సేవలను అందిస్తున్న శ్రీ సరస్వతి విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కరెస్పాండెంట్ ఎదులాపురం దయాకర్, ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలానికి చెందిన పాత్రికేయులను ముఖ్య అతిథులుగా పాఠశాల యాజమాన్యం ఆహ్వానించింది. జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మంచుకున్న అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, ఆట పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అతిథులను అలరించారు.స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ముగిసిన అనంతరం ఉమ్మడి మేడిపల్లి మండల పాత్రికేయులను పాఠశాల యాజమాన్యం ఘనంగా



సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎదులాపురం దయాకర్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.36 సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేందుకు శ్రీ సరస్వతి విద్యాలయం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,పాత్రికేయులు పాల్గొన్నారు.

# భీంగల్ మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భీంగల్, ఆగష్టు 15(జనం సాక్షి)**భీంగల్ మండల ప్రజా పరిషత్, మండల రెవెన్యూ, మున్సిపల్ తదితర ప్రభుత్వ అనుబంధ సంస్థలు,ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతి, ప్రభుత్వ పాఠశాలలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. అలాగే భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామ పంచాయతీలో గ్రామసర్పంచ్ గడాల ప్రసాద్ చేతుల మీదుగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా గడాల ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంను తీసుకు



వచ్చిన స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగల వల్లే ఈ రోజు దేశ ప్రజలు స్వేచ్ఛగా, సుఖసంతోషాలతో స్వతంత్రంగా జీవిస్తున్నారని, వారి త్యాగలను స్మరించుకుంటూ దేశ ప్రజలు, యువకులు, నాయకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పేర్కొంటూ, జాగిర్యాల్ గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియచేశారు.గ్రామ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకల్లో చిన్నారులు వేసిన స్వతంత్ర సమర యోధుల వేశాధారణలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలి చాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్ప ంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, గ్రామ అభి వృద్ధి కమిటీ, పంచాయతీ పాలక వర్గం, యువ కులు, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణపూర్ ను ముంపు గ్రామంగా ప్రకటించాలి

**గంగాధర ఆగస్టు15(జనంసాక్షి):**మండలంలోని నారాయణపూర్ గ్రామంలో నారాయణపూర్ రిజర్వాయర్ ఆనుకొని ఉన్న నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని గత ఏడు రోజులుగా గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగా ణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి , సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. సందర్భంగా అంబటి జోజి రెడ్డి, మిల్కూరి వాసుదేవరెడ్డి లు మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామాన్ని తక్షణమే ముంపు గ్రామంగా ప్రకటించాలని చాలా రోజుల నుండి ఇక్కడ ఉన్న ప్రజలు,రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణపూర్ విచ్చేసిన మేడిపల్లి సత్యం నేను గెలిచిన తర్వాత రెండు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వా న్ని ఒప్పించి ముంపు గ్రామంగా ప్రకటిసా్తనని చెప్పి ఓట్లు వేపించుకొని నేడు ముఖం చాటేసే పరిస్థితి దాపురించిందని విమర్శించారు. న్యాయబద్ధంగా ప్రజా స్వామ్య యుతంగా నారాయ ణపూర్ గ్రామ ప్రజలు తమ న్యాయమైన హక్కులు ,డిమాండ్ల కోసం చేస్తున్న ఉద్యమాన్ని నీరు కార్చేందుకు రాజకీయ దురుద్దేశంతో కేసులు గ్రామ ప్రజలపై నమోదు చేయడం బాధాకరం అన్నారు. గ్రామ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ రాజకీయ పబ్బం గడుపుకునే వారి పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్షణమే నారాయ ణపూర్ గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చూపే దిశగా ముందుకు వెళ్లాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన



నిర్వహిస్తామని హెచ్చరించారు.చొప్పదండి ఎమ్మెల్యే కాకముందు ఒక మాట గెలిచిన తర్వాత మరో మాట మాట్లాడడం మేడిపల్లి సత్యం కు తగద న్నారు .రాజకీయాలను పక్కనపెట్టి గ్రామస్తుల డిమాండ్ ను పరిష్కరి ంచాలన్నారు.ముంపు గ్రామంగా ప్రకటి ంచి, అవార్డు చేయాలని డిమాండ్ చేశారు .ప్రజా ఉద్యమాల ముందు ఏ ప్రభుత్వాలు నిలబడ లేవన్నారు. రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా విస్తరించక ముందే నారాయణపూర్ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు చేసే న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీలు ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతుగా ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి రాజేశం, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కరీంనగర్ నగర అధ్యక్షులు సత్య రావు, రాజశేఖర్ , మాజీ సర్పంచుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జోగు లక్ష్మీరాజ్యం సాగర్ ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ రావు, మాజీ సర్పంచ్ ఎం డి నజీర్, వడ్లూరి ఆదిమల్లు గడ్డం స్వామి, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రాయికల్ ఆగస్టు 16 (జనం సాక్షి )రాయికల్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాయికల్ మండలం తో పాటు అన్ని గ్రామాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యవసా య కార్యాలయం, పోలీస్‌స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య గ్రామపచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా అధికారులు ,ప్రజాప్రతి నిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగా లను స్మరించుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తూబ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు.వారి త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం వచ్చిందని అన్నారు.దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు.

# మండల కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ముస్తాబాద్ ఆగస్టు 16 (జనం సాక్షి )ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యవసాయ కార్యాలయం, పోలీస్‌స్టేషన్,ప్ర పాథమిక ఆరోగ్య కేంద్రం,మండల మహిళా సమాఖ్య, పశు వైద్యశాల,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు ,ప్రజాప్రతి నిధులు ,ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీ యులత్యాగాలనుస్మరించుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ ఫారుక్ మా ట్లాడుతూబ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహాను భావులు తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం వచ్చిందని అన్నాసమరయోధుల కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు.భారతదేశాన్ని ప్రపంచంలో గర్వించదగ్గ స్థాయికి తీసుకెళ్లిన ఎందరో మహనీయులను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మెండోర సన్ రైసర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భీంగల్ రూరల్, ఆగష్టు 15(జనం సాక్షి)**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భీంగల్ మండలంలోని మెండోర గ్రామ సన్ రైసర్స్ యూత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు సుందరగిరి రాంచంధర్ గౌడ్ చేతుల మీదుగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సుందరగిరి రాంచంధర్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంను తీసుకువచ్చిన స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగల వల్లే ఈ రోజు దేశ ప్రజలు స్వేచ్ఛగా, సుఖసంతోషాలతో స్వతత్రంగా జీవిస్తున్నారని, వారి త్యాగలను స్మరించుకుంటూ దేశ ప్రజలు, యువకులు, నాయకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పేర్కొంటూ, మెండోర గ్రామ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. సన్ రైసర్స్ యూత్ వారు యువజన సంఘం స్థాపించిన సంవత్సరం నుండి ఇప్పటి వరకు సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారని, ప్రతి సంవత్సరం వినాయక, దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించి, ఉత్సవాలను, హోమ యాగాలను, అన్నదాన సత్రాలను ఘనంగా నిర్వహిస్తారాని సుందరగి రాంచందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గ్రామ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చిన్నారులు వేసిన భారత మాత, సుభాష్ చంద్రబోస్, మహాత్మ గాంధీ స్వతంత్ర సమరయోధుల వేశాధారణలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సన్ రైసర్స్ యూత్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కురి రాజేందర్, గాజరి జలందర్, సిలివెరి ప్రదీప్, కొట్టూరి దీపక్, పెంట వినయ్, గ్రామ పంచాయతీ పాలక వర్గం, ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత సమగ్రత కోసం పాటు పడాలి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 జనం సాక్షి:**ప్రతి ఒక్కరు దేశ ఐక్యత, సమగ్రత కోసం పాటుపడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పలు అసోసియేషన్ల కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తొలిసారి పూర్తి వందేమాతరం గీతాన్ని పాడాలని చట్టం తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. ఇకపై ఎక్కడైతే జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారో అక్కడ పూర్తి వందేమాతరం ఆలపించాలని కోరారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆనాటి అమరుల త్యాగాల వల్లే స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొ న్నారు. 2047 వరకు వికసిత్ భారత్ సాధించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. జాతీయ సమైక్యత, దేశ భద్రత, స్వదేశీ ఆత్మ విశ్వాసం దిశగా ముందుకు సాగాలన్నారు. మొదటగా బస్ స్టాండ్ ఆవరణలోని ఆటో స్టాండ్ అసోసియేషన్, అనంతరం క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే సన్ రైజ్ హాస్పిటల్ లో జాతీయ జెండాను ఎగుర వేశారు. కాగా బీజేపీ జిల్లా కార్యాలయం, కార్పొరేషన్ కార్యాలయంలో, పరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మరణిస్తూ మరొకరికి కంటిచూపునిచ్చిన ఎనిమిరెడ్డి జ్యోతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 జనం సాక్షి :అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నిజామాబాద్ జిల్లా నాయకులు కాలేపల్లి క్యాంపుకు చెందిన ఎనిమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి భార్య గత కొన్ని రోజుల నుండి మెదడు సంబంధిత వ్యాధితో శుక్రవారం నిజామాబాదులోని ప్రగతి హాస్పిటల్ లో రాత్రి తుది శ్వాస విడిచారు. అంత్యక్రియలు వారి స్వగ్రామంలో శనివారం జరిగాయి. ఈ సందరభంగా న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడు తూ మరణానంతరం తన కళ్ళను దానం చేస్తే మరో ఇద్దరికి కంటిచూపు వస్తుందనే ఉద్దేశ్యంతో పార్టీ మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిన్న లయన్స్ క్లబ్ ద్వారా కళ్ళను అప్పగించటం జరిగింది, ఎనిమిరెడ్డి జ్యోతి విప్లవోద్యమానికి అనేక రకాలుగా సహకరించిందని, తన భర్త శ్రీనివాస్ రెడ్డి రైతు కూలి సంఘంలో పనిచేయడానికి ఆమె సతీమణి చేసిన కృషి మరువలేనిదని, జ్యోతి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు మరణంలో కూడా సమాజ హితం కోరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భర్త శ్రీనివాస్ రెడ్డి,కొడుకు శివ తేజ రెడ్డి, కూతురు హంసిక ,సిపిఐ (ఎం-ఎల్ )న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నగర కార్యదర్శి నీలం సాయిబాబా, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పూర్ భూమయ్య , దేశెట్టి సాయిరెడ్డి న్యూడెమోక్రసీ నాయకులు వేములపల్లి అరుణ పిట్ల సరిత, సూర్య శివాజీ,జేపీ గంగాధర్ డి బస్సీ,అగ్గు ఎర్రన్న చిన్నయ్య ,డి.గంగాధర్,గోపాల్ గొంట్యాల రమేష్, డి.మల్లికార్జున్ శివ నీలం లక్ష్మి సంజన భారతి నరసయ్య సాయిలు,అనంతయ్య పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 జనం సాక్షి** : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్, పౌర సరఫరాలు, హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రుద్రంగి ఆగస్టు 15 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మోతిరామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గండి నారాయణ, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు ఎలిగేటి సూర్య కిరణ్, హై స్కూల్ లో హెచ్ఎం సమ్మిరెడ్డి, కేరళ హై స్కూల్ లో కరస్పాండెంట్ బాబు నంబియార్, కృష్ణవేణి హై స్కూల్లో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, నారాయణ టెక్నో స్కూల్లో కరస్పాండెంట్ అంబటి శ్రీనివాస్, హనుమాన్ టెంపుల్ గాంధీ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ ఆకుల గంగారాం, ఇందిరా చౌక్ లో 13 వ వార్డు సభ్యులు శీలం స్వాతి మీనయ్య, అంబేద్కర్ చౌక్లో 5వ వార్డు సభ్యులు గుగ్గిల పావని వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, బిజెపి అధ్యక్షుడు కరుణ వత్తుల వేణు, చైతన్య యూత్ లో ఇప్ప నరేష్, పద్మశాలి సంఘంలో మంచే రమేష్, తదితరులు మూడు రంగుల జెండాను ఎగరవేశారు.

# విద్యార్థులు దేశ భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి



**సిరికొండ ఆగస్టు 15 (జనం సాక్షి):** విద్యార్థులు దేశ భవిష్యత్తుకు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి సూచించారు. దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను అలవర్చుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, దేశ పౌరులుగా మనపై ఉన్న బాధ్యతలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవలోనూ ముందుండాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన ప్రతిభను పెంపొందించుకుని సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా తనను తాను తీర్చిదిద్దుకోవాలని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, నాటికలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ ప్రతిభతో ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**సిరికొండ ఆగస్టు 15(జనం సాక్షి ):** స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు సూచించారు.సత్యశోధక్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య సాధన సంగ్రామంలో ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నాటి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, నేటి తరంపై ఉన్న బాధ్యతలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సామాజిక సేవలోనూ ముందుండాలని ఆకాంక్షించారు.తమ ప్రతిభను దేశ ప్రగతికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు, నాటికలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభతో ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# రెపరెపలాడినా మువ్వన్నెల జెండా



**ఇందల్వాయి ఆగస్టు 15 జనం** సాక్షిఇందల్వాయి మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయల ముందు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు, ఈ సందర్భంగా 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఇందల్వాయి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలయ్య జాతీయ జెండాను ఎగురవేయగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి అనంతరావు జాతీయ జెండాను ఎగురవేశారు, ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుమలత జెండాను ఎగురవేశారు, ఆటవి రేంజ్ కార్యాలయం వద్ద అటవీ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ జాతీయ జెండాను ఎగురవేసి వందేమాతరం గీతాలాపన చేశారు, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సునీత జాతీయ జెండా ఎగరవేయగా సిబ్బంది పాల్గొన్నారు, కాంగ్రెస్ పార్టీ గద్దెపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల కిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అలాగే బిజెపి జెండాను ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు, టిఆర్ఎస్ పార్టీ గద్దెపై ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, నల్లవెల్లి సింగిల్ విండో కార్యాలయంలో సహకార సంఘం చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు, ఇందల్వాయి సహకార సంఘంలో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు, అలాగే గ్రామ గ్రామాన ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయంలో జాతీయ జెండాను ఆయా ఉపాద్యాయులు ఆవిష్కరించారు

## ప్రతిభకు బంగారు పతకాలు వెండి పతకాలు



ఆగస్టు 15 (జనం సాక్షి ) నిజాంసాగర్మహమ్మద్ నగర మండలంలోని కోమలంచ పాఠశాలలో 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పదో తరగతి (రాజ 2025--26) ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు "శ్రీ గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి మెడల్ సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్" పురస్కారాలను అంద జేశారు. పాఠశాల, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్.కె. ముస్కాన్ (తండ్రి: అన్వర్)కు బంగారు పతకం, నగదు బహుమతి, పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన వై. కీర్తన (తండ్రి: రాజు)కు వెండి పతకం, నగదు బహుమతి అందజేశారు. ఈ పురస్కారాలను గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి అల్లుడు కె. జైపాల్ రెడ్డి అందజేశారు.కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాలచందర్, సర్పంచ్ బండారి లక్ష్మి, ఉపసర్పంచ్ ముఖీద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఉంటూ అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థినుల ప్రతిభను కొనియాడారు.

## పెద్దకొడప్గల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్ద కొడప్గల్ ఆగస్ట్ 15 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి బలరాం, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ అరుణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాకాంత్, విద్యాశాఖ మండల కార్యాలయం వద్ద ఎంఈఓ ప్రవీణ్ కుమార్, రైతు వేదిక వద్ద ఎంఏఓ కిషన్, గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు, పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్, మహాత్మా గాంధీ, అంబేద్కర్ చౌరస్తాలలో, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద, యూనియన్ల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ ఆలయ చోరీ కేసును చేదించిన పోలీసులు




**సదాశివనగర్ ఆగస్టు14 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలో ఉన్న ఎల్లమ్మ ఆలయంలో జరిగిన బంగారు ముక్కుపోగుల చోరీ కేసును సదాశివనగర్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 8 గ్రాముల బంగారు ముక్కుపోగులు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆలయంలోని బంగారు ముక్కుపోగులు చోరీకి గురైనట్లు ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు క్రైమ్ నంబర్ 157/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆధారాలను సేకరించి నిందితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తులో తోగరి శ్రీనివాస్ (47), సదాశివనగర్, తోగరి మల్లేశ్వరి (41), ధర్మారావుపేటకు చెందిన వారేనని గుర్తించారు. ఆగస్టు 8న ఆలయం వద్దకు వెళ్లిన నిందితులు తాళం వేసి ఉండటాన్ని గమనించి, రాయితో ఇనుప గేటు తాళాన్ని పగులగొట్టి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి విగ్రహాలకు అలంకరించిన బంగారు ముక్కుపోగులను చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను ఇంట్లోని బీరువాలో దాచిపెట్టి, ఆగస్టు 14న వాటిని కామారెడ్డిలో విక్రయించేందుకు హీరో సీడీ డీలక్స్ మోటార్‌సైకిల్‌పై బయలుదేరినట్లు తెలిసింది. మర్కల్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి నిందితులు పారిపోయేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించడంతో వారి వద్ద నుంచి 8 గ్రాముల బంగారు ముక్కుపోగులు, నేరానికి ఉపయోగించిన మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో సదాశివనగర్ ఎస్సై ఎం. పుష్పరాజ్‌తో పాటు క్రైమ్ పార్టీ సిబ్బంది అజర్ ఫారూక్, నరేష్, ఇసాక్, ప్రభు కీలక పాత్ర పోషించారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీరాజేష్ చంద్ర అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు గ్రామస్తుల ప్రశంసలు



**సదాశివనగర్ ఆగస్టు 15 (జనంసాక్షి)** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను చూసిన గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడంతో పలువురు శభాష్ అంటూ ప్రశంసించారు. పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో విద్యార్థులు తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు. పాఠశాలలో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాల ప్రత్యేకతగా నిలిచింది. చదువుతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అన్ని రంగాల్లో ముందుంటారని మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.

# విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది



**సిరికొండ ఆగస్టు 15(జనం సాక్షి):** సిరికొండ మండలం లోని తూంపల్లి పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ అయినాల శ్రీకాంత్ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన ప్రోత్సాహం అందిస్తే వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని అన్నారు. విద్య అనేది కేవలం మంచి మార్కులు సాధించడానికి మాత్రమే పరిమితం కాదని, ప్రతి విద్యార్థి జీవితాన్ని సరైన దిశలో నడిపించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. విద్య ద్వారా జ్ఞానం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి సమాజానికి నాయకత్వం వహించే పౌరులని, అందువల్ల ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థుల్లో ప్రతిభకు ఏమాత్రం కొదవ లేదని అన్నారు. వారికి సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, అవసరమైన సహకారం అందిస్తే ఉన్నత స్థాయికి ఎదిగి తమ కుటుంబంతో పాటు గ్రామానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థులకు ప్రశంస పత్రాలు అందించడం ద్వారా వారి కృషిని గుర్తించడంతో పాటు, మిగిలిన విద్యార్థుల్లో కూడా చదువుపై ఆసక్తి, పోటీ తత్వం, సాధించాలనే పట్టుదలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపా రు. విద్యార్థులు కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను అలవర్చుకుని ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక అభినం ఎదనలు తెలిపారు. విద్యతో విజ్ఞానం.. విజ్ఞానంతో అభివృద్ధి.. అభివృద్ధితో సమాజ ప్రగతి" అనే లక్ష్యంతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు హెల్పి ంగ్ హార్ట్స్ ఫౌండేషన్ భవిష్యత్తులోనూ తన వంతు కృషి కొనసాగిస్తుందని అయినాల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జింక రాజేందర్, వార్డు సభ్యులు రాజు, రవి, మహే ందర్, గ్రామ శాఖ అధ్యక్షులు హరీష్ గౌడ్, మాజీ సర్పంచ్ దేవరాజ్, గ్రామ యువకులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ముత్తారం ఆగస్టు 15 (జనంసాక్షి):** మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యా లయాలు, గ్రామపంచాయతీ కార్యాల యాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ శాఖల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్ర తినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కున్నారు. ముత్తారం తహసీల్దార్ కార్యాలయంలో మధుసూదన్ రెడ్డి, మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. మండల ఆరోగ్య కేంద్రం, ఎంఈఓ కార్యాలయంలో హరిప్రసాద్, విద్యుత్ శాఖలో రాజేందర్, పోలీస్ శాఖ కార్యాలయంలో ఎస్సై రవికుమార్, వ్యవ సాయ శాఖ కార్యాలయంలో అనూష, ఐకేపీ కార్యా లయంలో ఏపీఎం స్వరూప రాణి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగా లను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచే యాలని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందిం చేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. లిగ్రామపంచాయతీల్లోనూ ఘనంగా వేడుకలులి మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. బియ్యని శివకుమార్, సుధాటి రవీందర్ రావు, మెంగని సమత, పోతిపెద్ది కవిత, అన్నపూర్ణ, పేగడ తిరుమల, రాపెల్లి రాజయ్య, అత్తే చంద్రమౌళి, చిలువేరీ జ్యోతి, ఊట్ల చరణ్, చొప్పరి సంపత్, ఇండ్ల కృష్ణవేణి, తాని ప్రభాకర్, గడ్డం రాజేశం, రాజేశ్వరి తదితరుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. గ్రామస్థులు, మహిళలు, యువత, విద్యార్థులు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. పలు గ్రామాల్లో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలల్లో విద్యార్థుల సందడిమండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించగా, విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. పలువురు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు, దేశ స్వాతంత్ర్య పోరాట విశేషాలపై ప్రసంగించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య పోరాటం, జాతీయ సమైక్యత, దేశభక్తి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో కార్యక్రమాలుమండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా రాజకీయ పార్టీల ఆధ్వర్యంలోనూ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశభక్తి స్ఫూర్తితో వేడుకలుఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పలువురు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరం కొనసాగించాలని, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ సమగ్రతకు ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. మొత్తంగా ముత్తారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, విద్యాసంస్థలు, వివిధ సంస్థల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి స్ఫూర్తితో ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతాకాలు రెపరెపలాడుతుండగా, దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలతో మండలం మార్మోగింది



## ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



**చొప్పదండి, ఆగస్టు 15( జనం సాక్షి ):**మండలంలోని కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల మహేష్( 37 ) మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొలిమికుంటకి చెందిన చీకట్ల మహేష్ గత కొంత కాలంగా మధ్యానికి బానిసాయి ఎలాంటి పని చేయకుండా ఇంట్లో భార్య వేధిస్తూ తరచూ గొడవ చేస్తూ ఉండేవాడు. శుక్రవారం రాత్రి అతిగా మద్యం సేవించి భార్యను కొట్టి ఇంటిలో టీవీ పగలగొట్టడంతో భార్య తన పుట్టింటికి వెళ్ళింది. శనివారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి చూసేసరికి హాల్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని మహేష్ చనిపోయాడు. మృతుని భార్య కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఉరి వేసుకున్న మహేష్ ను చూసేసరికి చనిపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి తమ్ముడు చీకట్ల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఎగురవేసి పోలీస్ అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత,ఐక్యతతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రత, చట్టబద్ధ పాలనతో పాటు ప్రజలకు స్నేహపూర్వకమైన, పారదర్శకమైన,సాంకేతికత ఆధారిత పోలీసింగ్ సేవలను అందించడమే ప్రతి పోలీస్ అధికారి పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఏ. ఓ, ఎస్.ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి)** కరీంనగర్ నగరవ్యాప్తంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా, దేశభక్తి పూరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మేయర్, డిప్యూటీ మేయర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, నగరంలోని వివిధ డివిజన్లు, స్వచ్ఛంద సంస్థలు, యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మువ్వన్నెల జెండా కార్యక్రమాలలో పతాకావిష్కరణలు గావించారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి, ప్రజాసమూహంతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... దేశ పురోగతితో పాటు కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్క పౌరుడు చురుగ్గా భాగస్వామ్యం కావాలని కోరారు. కరీంనగర్ నగర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కార్యాలయంలో నిర్వహించిన ఇండిపెండెన్స్ డే వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు, బిజెపి ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ప్రభాకర్ రెడ్డి, చీకోటి గాంధీ, గీకురు ఆంజనేయులు, జయసేన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. భగత్ నగర్‌లో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. డోలి ఉపేందర్, మొండయ్య, రాము గౌడ్, కన్నం శ్రీనివాస్,




బొంతల ప్రవీణ్ కుమార్, వర్దినేని వెంకట్ రావు, భీమరి సత్యం, ఇతరులు పాల్గొన్నారు. అయ్యప్ప టెంపుల్ సమీపంలో ఆదర్శ యూత్, జై భీమ్ యూత్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అరికిల్ల శంకర్, సోమిడి మల్లేశం, గుడాల కృష్ణ, దాసరి రమేష్, పంబాకు నరేందర్, సలీం , రసూల్ తదితరులు పాల్గొన్నారు. భగత్ నగర్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సన్నత్, ప్రజోత్, సాయి, ఇతరులు పాల్గొన్నారు. 43వ వ డివిజన్ భగత్ నగర్ లో పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. రుద్రాక్ష కృష్ణ, చంద్రయ్య, లక్ష్మణ్, రాజయ్య, సతీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. గోదాంగడ్డ ప్రాంతంలో ఎస్.బి.ఎస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా కార్పొరేటర్ పొన్నం లక్ష్మీ -మొండయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. 20వ డివిజన్ రేకుర్తి ప్రాంతంలో విజయపురి కాలనీలో కరీంనగర్ జిల్లా గృహ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. కార్పొరేటర్లు పర్వతం మల్లేశం, మల్లికార్జున రాజేందర్, చెంచయ్య, మురళి, వెంకన్న, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. రామచంద్రపూర్ కాలనీ బైపాస్ రోడ్డులోని పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ- వేణు, భద్రయ్య, కుంభం మల్లయ్య, రాజయ్య, మేకల తిరుపతి, ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**మల్లాపూర్ ఆగస్టు15 (జనంసాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆగస్ట్ 15 భారతదేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన రోజు. 1947 ఆగస్ట్ 15న సుదీర్ఘ పోరాటాల తర్వాత బ్రిటీష్ పాలన నుండి మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. ఈ చారిత్రక దినం ప్రతి భారతీయుడికి స్వేచ్ఛ విలువను, త్యాగాలను గుర్తుచేస్తుంది అని వారు అన్నారు. అలాగే ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేసి ప్రధాన ఉడలిలలో జెండా అను ఆవిష్కరించి భారత మాత కి జై అంటూ ర్యాలీనిర్వహించారు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన బాలికలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు డాక్టర్ గంద్ర స్మిత ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఆర్ కె ఉమెన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ హైదరాబాద్ వారు వారి తాతయ్య గంద్ర చంద్రశేఖర రావు నానమ్మ గంద్ర భూలక్ష్మి జ్ఞాపకార్థం పదివేల నగదును బహుమతులను గంద్ర మమతా రాణి గజసింహారావు అందజేశారు. వేంపేట్ కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్య జ్యోతి ఎస్సీ సీ ఎస్టీస్కాలర్షిప్ ను బాలికలకు మాత్రమే వర్తించే ఈ స్కాలర్షిప్ సుంకే వైష్ణవి ఐదువేల నగదు ను బ్యాంకు మేనేజర్ రాకేష్, సిబ్బంది అందజేశారు. మొదటిసారిగా సాతారం గ్రామానికి వచ్చిన సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ రాకేష్ ను గ్రామ సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్, పాలకవర్గ సభ్యులు ఉపాధ్యాయ బృందం కలిసి సన్మానం చేశారు. ఉపసర్పంచ్ బేతి




జగన్ రెడ్డి తన సొంత గా పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున ఇస్తానని చెప్పగా ఈరోజు ఉపసర్పంచ్ బేతి జగన్ రెడ్డి శివరాత్రి శ్రావ్యకు 5000 రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు తమ తమ ఉపన్యాసాన్ని విద్యార్థులకు పలు సూచనల ద్వారా వివరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బహుమతులుఅందజేశారు.కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు శ్రీహరి, అంబటి భూమేశ్వర్,,వి డి సి చైర్మన్ కటకం బుచ్చిరెడ్డి,ఏ ఏ పి సిచైర్మన్ నిఘా శ్యామల, ఎర్ర రాజయ్య, జంగ ముత్యం, ఊద్గుల శేఖర్, అచ్చ చిన్న రాజం,రాజం బొడ్డు, రాజేష్,రమేష్, ఉపాధ్యాయులు ,శేషగిరి ,శ్రీనివాస్, చంద్ర ప్రకాష్, హరి శ్రీనీల్, రాజేంద్రప్రసాద్



,మొయినుద్దీన్, చంద్రకళ అపర్ణ,రాజ్యలక్ష్మి, కృష్ణశైలజ, వేదశ్రీ,రవళి, విద్యార్థుల తల్లిద ండ్రులతదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పలు పార్టీ కార్యాలయాల్లో, పలు డివిజన్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ఆగస్టు 15 ( జనం సాక్షి )



**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు.

**జనసేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



నగరంలోని 10వ డివిజన్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ వీర్ల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు కందుల రాజిరెడ్డి, కాస రాజపటేల్ పాల్గొన్నారు. కరీంనగర్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో 21వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పొన్నాల తిరుపతి, 41వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ జంగ మహేష్, నాయకులు మహాదేవుని రాజకుమార్, వజ్జా నాగరాజు, పెండ్యాల రామకృష్ణ, దొబ్బల అనిల్, వేముల శిరీష, గుండా శకుంతల, మామిడాల శంకర్, ఉప్పు మల్లయ్య తదితరులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

**కరీంనగర్ బస్‌స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

డా. బీఆర్ అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన సూచించారు.



ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎం బి. రాజు, జోనల్ సెక్యూరిటీ అధికారి భార్గావు, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్, డీఆర్ఎంలు ఎస్. భూపతి రెడ్డి, పి. మల్లేశం, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్-1, 2 డిపోలలో డిపో మేనేజర్లు ఐ. విజయమాధురి, ఎం. శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**సిపిఐ కార్యాలయంలో**




పేదల బతుకులు మారడం లేదు: పంజాల శ్రీనివాస్

80 ఏళ్ల స్వాతంత్ర్యంలో పాలకులు మారుతున్నారే తప్ప పేదల బతుకుల్లో మార్పు రావడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పొనగంటి కేదారి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బండ రాజిరెడ్డి, పైడిపల్లి రాజు, కొట్టె అంజలి తదితరులు పాల్గొన్నారు.

**హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు**



ప్రకాశం గంజ్‌లో ఆల్ మండల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పునూటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికుల సంక్షేమ వెల్ఫేర్ బోర్డు కోసం పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. రాజేశం, హమాలీ సంఘం నాయకులు ఆవుల రాజయ్య, చుక్క కుమార్, రాజమౌళి, చుక్క శ్రీనివాస్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

**మరో స్వాతంత్ర్య ఉద్యమం అవసరం: ఎడ్ల రమేష్**



లేబర్ అడ్డా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ పోరాట త్యాగధనుల పోరాట ఫలితంగా సాధించిన స్వాతంత్ర్య ఫలాలు పేదలు, కార్మికులు, రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, ధరల పెరుగుదల వంటి సమస్యలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ దోపిడీ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, సెక్యులర్ ఉద్యమాలను బలోపేతం చేయాలని కోరారు.

**డ్రగ్స్, గంజాయికి విద్యార్థి యువత దూరంగా ఉండాలి: నరేష్ పటేల్**



రాంనగర్‌లోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసతి గృహ సంక్షేమ అధికారి డి. శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లోనే ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. చదువు, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాలపై దృష్టి సారించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి అంజయ్య గౌడ్, విద్యార్థులు లక్ష్మతి, నాగరాజు, శివ, అరవింద్, గంగాధర్, మహేష్, గోపీసింగ్, రాముడు, తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి: మిల్కూరి వాసుదేవరెడ్డి**



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీపీఎం జిల్లా కార్యాలయం ముకుందలాల్ మిశ్రా భవన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వాన్ని కాపాడేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులను అడ్డుకోవాలని, స్వాతంత్ర్య ఫలాలు పేద, బడుగు, బలహీన వర్గాలకు అందేలా పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో గుడికాందుల సత్యం, ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, జి. రాజేశం, కోనేటి నాగమణి, రాయికంటి శ్రీనివాస్, గజ్జల శ్రీకాంత్, కె. అరవింద్, పుల్లెల మల్లయ్య, మానస, సురేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

**19 వ డివిజన్ రేకుర్తి లో**





జ్యోతి నగర్ జెండా చౌరస్తాలో



61 వ డివిజన్ కాశ్మీర్ గడ్డలో



4 వ డివిజన్ దూర్శేడ్ లోని గోపాల్ పూర్

## తుర్కల మద్దికుంట లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా
- సర్పంచ్ గోగు రాజయ్య యాదవ్

పెద్దపల్లి(రూరల్),ఆగస్టు 15(జనంసాక్షి) :

పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో శుక్రవారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ నృత్యాల తో జాతీయ గీతాలు పాడి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గోగు రాజయ్య యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే ఈనాడు స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు సహకారంతో గ్రామంలో నిధులు వెచ్చించి గ్రామ పంచాయతీ పాలకవర్గం అందరం కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమన్వయంతో గ్రామాన్ని ఇంకా అభివృద్ధి దిశలో ఇంకా పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల తిరుపతి,వార్డు సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పాఠశాల చైర్మన్,గ్రామ పెద్దలు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది, పాల్గొన్నారు.





**శివ మార్కండేయ స్వామి దేవాలయానికి విరాళం అందజేత..**

**గన్నేరువరం, ఆగస్టు 15 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ స్వామి దేవాలయానికి శనివారం కరీంనగర్ ఆరపల్లి పట్టణానికి చెందిన చిదురాల లక్ష్మి , జనార్ధన్ దంపతులు 1,44,000 ఒక లక్ష 44వేల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. శివాలయ నిత్య పూజల కోసం, దేవాలయ అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు. భక్తులు ప్రతి ఏకాదశికి, ప్రతిరోజు శివలింగానికి అభిషేకాలు చేస్తున్నారు. అనంతరం విరాళం అందజేసిన చిదురాల లక్ష్మీ జనార్ధన్ దంపతులను, కిరణ్, రాజులను ఆలయ కమిటీ అధ్యక్షులు తెల్ల రవీందర్, గౌరవ అధ్యక్షులు తెల్ల చంద్రశేఖర్ స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తెల్ల రవీందర్, గౌరవ అధ్యక్షులు తెల్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మచ్చ బాలరాజు, కోశాధికారి ఓద్నాల అంజయ్య, బూర శ్రీనివాస్ ,బూర లక్ష్మణ్, వెంగళ కమలాకర్, వేముల రవికుమార్, లక్ష్మీపతి, గాలి శ్రీహరి, చంద్రశేఖర్, తెల్ల లక్ష్మణ్, భీమనాథుని ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే ఈరోజు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నారాయణ దాస్ అశోక్
- ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్
- ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :**
మనకు స్వాతంత్ర్యం రావడానికి లక్షలాది మంది పోరాటం,వేలాది మంది ప్రాణ త్యాగాలు కారణమని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు నారాయణ దాస్ అశోక్,పోగుల విజయ్ కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పాత్రికేయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో గౌరవ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి, ప్రెస్ క్లబ్ సభ్యులు వీరమల్ల విద్యాసాగర్ రావు,ముత్యాల కృష్ణమూర్తి, శ్రీరాముల సురేష్,ఈదునూరి జైపాల్, బోనాల నాగరాజు,కొలిపాక కృష్ణ,రావుల చంద్రమౌళి,ఉప్పు శ్రీనాథ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 15, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్ జాతీయ జెండాను ఎగరవేశారు. పాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి ప్రధాన రహదారి ద్వారా గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సూక్తులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు డప్పు చప్పుల్లతో పరేడ్ నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను సిరిసిల్ల - కామారెడ్డి ప్రధాన రహదారిపై నిర్వహించగా అందరిని అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందు ఉండడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్, డైరెక్టర్లు నయిమా, అశ్రాఫ్, పిఈటిలు భరత్, రాకేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆర్మూర్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు..

**ఆర్మూర్,ఆగస్టు 15(జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతమాత, మహాత్మ గాంధీజీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. సబ్ కలెక్టర్,మున్సిపల్, ఏసిపి,ఆర్మూర్ పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలైనా నలంద,శ్రీ చైతన్య,క్షత్రియ,విద్య పాఠశాలల్లో త్రివర్ణ జెండాను ఎగురవేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు.




## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :**
స్థానిక గాయత్రి విద్యానికేతన్‌లో భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని-విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. వివిధ దేశభక్తి గేయాలపై చిన్నారులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందించగా, 6, 7, 8 తరగతుల విద్యార్థులు రూపొందించిన పిరమిడ్ విన్యాసాలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. కరాటే, కర్రసాము తదితర శిక్షణ పొందుతున్న విద్యార్థులు ప్రత్యేక విన్యాసాలు ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచారు. స్వాతంత్ర సంగ్రామం, జాతీయ నాయకులు మరియు మహనీయుల త్యాగాలపై విద్యార్థులు చేసిన ఉపన్యాసాలు దేశభక్తి స్ఫూర్తిని నింపాయి. ఈ



కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కరస్పాండెంట్‌రజని దేవి మాట్లాడుతూ, నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఎందరో అమర వీరుల ప్రాణత్యాగాల ఫలితమని,వారి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనగా, చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు ఆద్యంతం అలరించాయి.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





జిల్లా సంక్షేమ శాఖ,పౌర సరఫరాల,సర్వే అండ్ రెవెన్యూ శాఖ,సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పనులు, వివరాలు,పథకాలతో రూపొందించిన శకటాలు ప్రదర్శించారు.

**స్టాళ్ల ప్రదర్శన**

అలాగే గ్రామీణ అభివృద్ధి శాఖ,వ్యవసాయ, ఉద్యానవన,పోలీస్ శాఖ, 17వ బెటాలియన్,అటవీ శాఖ,లీడ్ బ్యాంక్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తదితరులతో కలిసి పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు,మంచి శకటాలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు,నగదు అందజేసి, అభినందించారు.

**మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ, ఈ ఆటోల పంపిణీ**

స్త్రీ నిధి ద్వారా జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు ఈ స్కూటీ,ఈ ఆటో లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ అతిథులతో కలిసి పంపిణీ చేశారు. రూపాయలు లక్ష విలువైన ఈ స్కూటీలు 24 మందికి, రూపాయలు 14 లక్షల 25 వేల విలువైన ఈ ఆటోలను అందజేశారు.

**120 కోట్లకు పైగా రుణాలు**

855 మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు రూ. 100 కోట్ల 12 లక్షలు,అలాగే 847 సంఘాలకు స్త్రీ నిధి రూ. 20 కోట్ల 66 లక్షల రుణాలను పంపిణీ చేశారు.

**దివ్యాంగులకు..**

టీవీ సీ సీ స్కీమ్ కింద జిల్లాలోని పలువురు దివ్యాంగులకు ఆటో, హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన దుంపేటి కుమారస్వామికి ఎలక్ట్రిక్ ఆటో,గుర్రంవానిపల్లికి చెందిన కంది తిరుమల్ రెడ్డి,ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన కొమిరే పరశురాముకు హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ ను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ చక్రపాణి,పుల్కం రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు బీబీ శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఏవో రాంరెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సదాశివనగర్, ఆగస్టు15 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీలలో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి దేశానికి వందనం చేశారు. విద్యార్థులు దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రాక్టర్ బ్యాటరీలు,ట్రాక్టర్ జాకీ చోరీపై కేసు నమోదు:ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక ఆగస్టు 15 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని గన్ముకుల గ్రామానికి చెందిన గాజుల సమయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.వ్యవసాయ పనుల నిమిత్తం తన వద్ద ఉన్న ట్రాక్టర్‌ను వినియోగిస్తున్నాడు.తేదీ 12.08.2026 న సమయ్య తన ట్రాక్టర్‌తో పొలాన్ని దున్ని,ఇంకా దున్నవలసి ఉండటంతో ట్రాక్టర్‌ను పొలం వద్దనే ఉంచి ఇంటికి వెళ్లాడు.తిరిగి 15.08.2026 ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా,తన ట్రాక్టర్‌కు సంబంధించిన బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి తీసుకెళ్లినట్లు గుర్తించాడు.చోరీకి గురైన బ్యాటరీ విలువ సుమారు రూ.5,000/-ఉంటుందని ఫిర్యాదులు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

అదేవిధంగా,గత నెల రోజుల క్రితం అదే ఘనముక్క గ్రామానికి చెందిన గుడిపాటి శివారెడ్డి,తన ట్రాక్టర్‌ను పొలం వద్ద ఉంచి రెండు రోజుల తర్వాత వెళ్లి చూడగా,ట్రాక్టర్‌కు సంబంధించిన జాకీ కనిపించకుండా పోయినట్లు తెలిపాడు.చుట్టుపక్కల వెతికినా ట్రాక్టర్ సంబంధించిన ఆ జాకీ ఆచూకీ లభించలేదని,దాని విలువ సుమారు రూ.2,000/-ఉంటుందని తెలిపాడు.ఈ వరుస చోరీల నేపథ్యంలో వీణవంక పోలీసులు ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి,గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. చోరీలకు సంబంధించిన సమాచారం




తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతమని స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.



# మల్యాల మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మల్యాల ఆగస్టు 15 (జనం సాక్షి)**
భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం మల్యాల మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తి,జాతీయ సమైక్యత మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఒ రఘువరన్,తహసిల్దార్



కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్,గ్రామాలలో సర్పంచులు,ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు,పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు దేవస్థానంలో వివిధ పార్టీ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు,వివిధ కుల సంఘాలు,యూత్ సంఘాలలో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో,గ్రామాలలో వీధుల గుండా తిరుగుతూ నినాదాలు చేస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని,దేశ ఐక్యత,సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణారావు

- ఆగస్టు 15 నుంచి 2.50 లక్షల మంది అర్హులకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు
- పెద్దపల్లి జిల్లాలో 30,909 కొత్త రేషన్ కార్డులు -- 88,357 మందికి ప్రయోజనం
- రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు
- కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు రాక
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్





**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణారావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం జాతీయ గీతం వందేమాతరం ఆలాపనతో ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం సుమారు 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.50 లక్షల మంది అర్హులకు కొత్తగా సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మరో 4 లక్షల మంది అదనపు లబ్ధిదారు లకు గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మరో 5 లక్షల కుటుంబాలకు మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించేలా పథకాలను విస్తరిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో కొత్తగా 30,909 రేషన్ కార్డులు మంజూరు చేసి 88,357 మందికి ప్రయోజనం కల్పించామని ప్రభుత్వ విప్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు నేటి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు.చేయూత పింఛన్ల కింద జిల్లాలో 90,540 మందికి రూ.40.70 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14.03 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారంలిఖ పథకం కింద నిర్మాణాల పురోగతి ఆధారంగా జిల్లాలో ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతలిరైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు.రైతు భరోసా కింద 1,53,582 మంది రైతులకు రూ.161.38 కోట్లు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతలో 65,757 రైతు కుటుంబాలకు రూ.13.15 కోట్లు జమ చేశామని తెలిపారు.ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు అందుకున్న 12 మంది విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలు లభించాయి.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, డిసిపి రాంరెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఆర్డీఓ బి. గంగయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లు దాసరి. కోరుకంటి



**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తో కలిసి పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దపల్లి బస్టాండ్ కార్ అసోసియేషన్,పెద్దపల్లి బస్టాండ్ ఆటో అసోసియేషన్, ట్రినిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘు వీర్ సింగ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కార్ మరియు ఆటో అసోసియేషన్ ప్రతినిధులు, ట్రినిటీ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు,అభిమానులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.





# తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల నుంచి ప్రజాసేవ వరకు..

## ఇన్‌స్పెక్టర్ అనుముల నిరంజన్‌రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

**కరీంనగర్ రూరల్, ఆగస్టు 15 ( జనంసాక్షి)**
ఒకవైపు తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించారు.. మరోవైపు ప్రజా సేవకు ప్రాధాన్యమిస్తూ పేదలకు వైద్య సేవలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనతో పాటు సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అంకితభావంతో పనిచేసిన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనుముల నిరంజన్‌రెడ్డి సేవలకు అరుదైన గుర్తింపు లభించింది. ఆయన విశిష్ట సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2025 సంవత్సరానికి ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించింది. ఆ పతకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

**కానిస్టేబుల్‌గా ప్రస్థానం..**
1989లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన నిరంజన్‌రెడ్డి కరీంనగర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేశారు. 1990 జనవరిలో జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో తొలి పోస్టింగ్ పొందారు. అప్పట్లో తీవ్రవాద ప్రభావం ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. పలు ఎదురుకాల్పుల్లో ధైర్యంగా విధులు నిర్వర్తించారు. 1992లో స్వగ్రామమైన వరంగల్ జిల్లాకు వెళ్తున్న సమయంలో సుమారు 20 మంది మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో నిరంజన్‌రెడ్డికి గాయాలయ్యాయి. ఆయనతో పాటు పనిచేసిన కానిస్టేబుల్ శంకర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ వెనక్కి తగ్గకుండా ఎదురుకాల్పులు జరిపి ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ధైర్యసాహసాలను గుర్తించిన అప్పటి ప్రభుత్వం ఆయనను పలు సేవా పతకాలతో సత్కరించింది.



**ఎన్నికల సమయంలో కీలక సేవలు**
1994 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తీవ్రవాద ప్రభావం అధికంగా ఉన్న సిరిసిల్ల ప్రాంతంలోని వీర్నపల్లి గ్రామంలో సీఆర్పీఎఫ్ పోలీస్ క్యాంపునకు గైడ్‌గా పనిచేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయడంతో పాటు పలు బాంబులు, ఆయుధాల స్వాధీనంలో కీలక పాత్ర పోషించారు.
విధి నిర్వహణలో భాగంగా ఎదుర్కొన్న ఓ ఎన్‌కౌంటర్ కేసులో సుదీర్ఘ న్యాయపరమైన ప్రక్రియను ఎదుర్కొన్నప్పటికీ అనంతరం నిర్దోషిగా బయటపడ్డారు. పదోన్నతుల్లో జాప్యం జరిగినా సర్వీస్ నిబంధనల ప్రకారం ఎస్‌ఐగా పదోన్నతి పొంది వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు.

**పోలీస్ సేవకు ప్రజాసేవను జోడించి..**
2013లో గొల్లపల్లి ఎస్‌ఐగా పనిచేస్తున్న సమయంలో పోలీస్ విధులతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తూ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులను ఒకచోట చేర్చి కార్యక్రమాలు నిర్వహించారు. మారుమూల గ్రామాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు భారీ వైద్య శిబిరాలను నిర్వహించారు. సుమారు 10 వేల మందికి 50 నుంచి 70 మంది వైద్యుల సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించారు. పోలీస్ శాఖలో కొత్తగా నియమితులయ్యే కానిస్టేబుల్ అభ్యర్థులకు ముందస్తు శిక్షణ, రోజువారీ గ్రౌండ్ శిక్షణ అందించి వారిని శారీరకంగా, మానసికంగా సిద్ధం చేయడంలోనూ కీలకంగా వ్యవహరించారు.



**డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి**
తదుపరి వివిధ పోలీస్ స్టేషన్లలో ఎస్‌ఐగా పనిచేసిన నిరంజన్‌రెడ్డి 2023లో సీఐగా పదోన్నతి పొందారు. విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో సేవల అనంతరం మెట్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. అక్కడ డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు కౌన్సెలింగ్, మోటివేషన్ కార్యక్రమాలు చేపట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుని పలు కేసుల్లో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

**కరీంనగర్ రూరల్‌లో సమర్థవంతమైన సేవలు**
ప్రస్తుతం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అనుముల నిరంజన్‌రెడ్డి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన, సీసీటీఎన్ఎస్ తదితర పోలీస్ శాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.
ఆయన సుదీర్ఘమైన, విశిష్టమైన పోలీస్ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం సిఫారసు మేరకు భారత ప్రభుత్వం 2025 సంవత్సరానికి ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆయన సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.

**సహచరుల సహకారం మరువలేను**
ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా అనుముల నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడంలో ప్రజలు అందించిన సహకారం, ఉన్నతాధికారులు తన సేవలను గుర్తించి చేసిన సిఫారసులు ఎంతో కీలకమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు, తనతో కలిసి పనిచేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.
తన పోలీస్ సేవా ప్రస్థానంలో తనతో కలిసి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క సిబ్బంది సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. ఇప్పటివరకు 82 క్యాష్ రివార్డులు, 64 జీఎస్సీలు, 24 ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు తెలిపారు.
తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రాణాలను పణంగా పెట్టిన పోలీస్ అధికారి నుంచి ప్రజా సేవకుడిగా, డ్రగ్స్ వ్యతిరేక పోరాట యోధుడిగా ఎదిగిన అనుముల నిరంజన్‌రెడ్డి సేవా ప్రస్థానానికి ఇండియన్ పోలీస్ మెడల్ మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది.

---

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగ ప్రశంస పత్రం స్వీకరించిన**

**సైదాపూర్ తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆర్ఐ వినోద్ కుమార్**

**సైదాపూర్ ఆగస్టు 15( జనం సాక్షి)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ పనితీరు కనబరిచినందుకుగాను సైదాపూర్ మండలంలోని రెవెన్యూ శాఖ నుండి తాసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆర్ ఐ వినోద్ కుమార్ ఈ సందర్భంగా కరీంనగర్ కలెక్టర్ సముదాయంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ మంత్రిగారు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు



---



## మాజీ ఎంపీటీసీ సత్తు సత్తమ్మ మృతి పరామర్శించిన జీవన్ రెడ్డి

గంగాధర ఆగస్టు15(జనంసాక్షి):
గంగాధర మాజీ జడ్పీటీసీ సత్తు కనకయ్య సతీమణి మాజీ ఎంపీటీసీ సత్తు సత్తమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించారు. మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు వేముల దామోదర్. ఎండి నజీర్ హుస్సేన్. శ్రీమల్ల మెగరాజ్. బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి. నాయకులు అబ్బిడి లక్ష్మారెడ్డి. గడ్డం ఆనంద్. తదితరులు ఉన్నారు.

---



ఎమ్మెల్యే కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చొప్పదండి, ఆగస్టు 15( జనం సాక్షి):**
మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల నాయకులు, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల, మహానుభావుల ప్రాణ త్యాగాల వల్ల మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పరిపాలన అందిస్తుందని తెలియజేశారు. చొప్పదండి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నవీన్ కుమార్, జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి ,చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్ , చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసారు. మండల కేంద్రములోని ఔఖీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నిజానపురం చందు, తెలంగాణ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పార్టీ మండల అధ్యక్షుడు వెలుమ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్ లు జెండాను ఎగరవేయగా, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ లు జాతీయ జెండా ఎగరవేశారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## 190 గ్రాముల గంజాయి స్వాధీనం..

## ఇద్దరి అరెస్ట్

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 15, ( జనం సాక్షి)**
జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రేకుర్తి, షేకబి కాలనీ, కొత్తపల్లి ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయిస్తున్న రేకుర్తికి చెందిన మహమ్మద్ షాబిక్, మహమ్మద్



షారుక్‌లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల గంజాయి, కెటీఎం ఆర్సి 200 బైక్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి తదుపరి చర్యల కోసం రూరల్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ కె. నాగేశ్వరరావు తెలిపారు. దాడుల్లో ట్రైనీ ఎస్‌ఐలు అరుణ్, కుమార్, మహేష్, శ్రీనివాస్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది రాజు,సతీష్, రాజేందర్, అక్షర పాల్గొన్నారు.



## కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా పంద్రాగస్టు పండగ

**కథలాపూర్ ఆగస్టు 15 (జనం సాక్షి)**

కథలాపూర్ మండల కేంద్రంలోని 19 గ్రామాల గ్రామపంచాయతీ పాలకవర్గంలోని సర్పంచులు జెండా ఎగరవేయడం జరిగింది మరియు కథలాపూర్ మండల కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవం గొప్ప దేశభక్తి ఉత్సాహంతో జరుపుకోవడం జరిగింది కథలాపూర్ మండల ఆఫీసులో డిపిఓ మదన్ మోహన్, ఎంపీడీవో శంకర్ నాయక్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవి కిరణ్ పంద్రాఆగస్టు పండుగలో జెండా ఎగురవేయడం జరిగింది. మరియు ప్రైవేట్ కళాధార పాఠశాల లో విద్యార్థులు వేషధారణలతో నృత్యాలతో అలరించడం జరిగింది మరియు భూషణరావుపేట పాఠశాలలో పూర్వ విద్యార్థి అయిన తరి రాజు  బ/నీ లక్ష్మణ్ ప్రస్తుతం దుబాయ్ లో ఉండగా తను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా 30 వేల రూపాయలు నగదు పాఠశాల అభివృద్ధికి ఇవ్వడం జరిగింది.



## కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోరుట్ల ఆగస్టు 15 (జనం సాక్షి)**

కోరుట్ల స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సిఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ శ్యామరాజ్ ఘనంగా నిర్వహించడం జరిగింది. సిఐ మాట్లాడుతూ యువకులు గంజాయి మత్తు పదర్తలకి బానిస కాకుండా విద్యార్థులు చదువుకొని మంచి భవిష్యత్తులో ఉత్తమమైన ఉద్యోగాలలో చేరి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేరుస్తూ క్రీడ రంగంలో రాణించాలని మరియు ప్రజల మామేక్యంగా ఉండాలని తెలియజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే

**గంగాధర ఆగస్టు15(జనంసాక్షి):**



మండలంలోని భూరుగుపల్లి గ్రామానికి చెందిన కొలపాక లక్ష్మణ్ తల్లి నర్సవ్వ అనారోగ్యంతో శనివారం మృతిచెందగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## వ్యక్తి ఆత్మహత్య



చొప్పదండి, ఆగస్టు 15( జనం సాక్షి ): మండలంలోని కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల మహేష్( 37 )  మద్యానికి బానిసై ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొలిమికుంటకి చెందిన చీకట్ల మహేష్  గత కొంతకాలంగా మధ్యానికి బానిసాయి ఎలాంటి పని చేయకుండా ఇంట్లో భార్య వేధిస్తూ తరచూ గొడవ చేస్తూ ఉండేవాడు. శుక్రవారం రాత్రి అతిగా మద్యం సేవించి భార్యను కొట్టి ఇంటిలో టీవీ పగలగొట్టడంతో భార్య తన పుట్టింటికి వెళ్ళింది. శనివారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి చూసేసరికి హాల్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని మహేష్ చనిపోయాడు. మృతుని భార్య కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఉరి వేసుకున్న మహేష్ ను చూసేసరికి చనిపోవడంతో  పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి తమ్ముడు చీకట్ల శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




## కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా పంద్రాగస్టు పండగ

**కథలాపూర్ ఆగస్టు 15 (జనంసాక్షి)**

కథలాపూర్ మండల కేంద్రంలోని 19 గ్రామాల గ్రామపంచాయతీ పాలకవర్గంలోని సర్పంచులు జెండా ఎగరవేయడం జరిగింది మరియు కథలాపూర్ మండల కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవం గొప్ప దేశభక్తి ఉత్సాహంతో జరుపుకోవడం జరిగింది కథలాపూర్ మండల ఆఫీసులో డిపిఓ మదన్ మోహన్, ఎంపీడీవో శంకర్ నాయక్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవి కిరణ్ పంద్రాఆగస్టు పండుగలో జెండా ఎగురవేయడం జరిగింది. మరియు ప్రైవేట్ కళాధార పాఠశాల లో విద్యార్థులు వేషధారణలతో నృత్యాలతో అలరించడం జరిగింది మరియు భూషణరావుపేట పాఠశాలలో పూర్వ విద్యార్థి అయిన తరి రాజు  బ/నీ లక్ష్మణ్ ప్రస్తుతం దుబాయ్ లో ఉండగా తను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా 30 వేల రూపాయలు నగదు పాఠశాల అభివృద్ధికి ఇవ్వడం జరిగింది.

## ఓడేడులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**ముత్తారం ఆగస్టు 15(జనంసాక్షి)**

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓడేడు శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు.ఎస్సై రవికుమార్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై మెరుపుదాడి చేసి నలుగురు పేకాటరాయుళ్లను రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3,030 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు,



## ప్రతిభకు వేదికగా బాస్కెట్‌బాల్ టోర్నీ

**కరీంనగర్ కల్చరల్ ఆగస్టు 15 (జనం సాక్షి)**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఔల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.

టోర్నమెంట్‌ను కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బిర్లా ఓపెన్ మైండ్స్ అండ్ ట్రినిటీ చైర్మన్ డి. ప్రశాంత్ రెడ్డి, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సీనియర్ ప్రెసిడెంట్ మహిపాల్, కిస్నా గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ ప్రతినిధి వరుణ్ సంయుక్తంగా ప్రారంభించారు.

జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 25 జట్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. యువ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి, జిల్లా, రాష్ట్ర స్థాయి జట్లకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దడమే టోర్నమెంట్ ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్రీడాభిమానులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.



## జిపి సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన కమాన్‌పూర్ సర్పంచ్

**కమాన్‌పూర్, ఆగస్టు 15, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, పాలకవర్గ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంటు-షర్టు క్లాత్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాము, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సేవకు గుర్తింపు.. ఉత్తమ లైన్ మెన్ గా ప్రశంసా పత్రం అందుకున్న కమాన్ పూర్ లైన్మెన్  ఓదెలు



**కమాన్ పూర్, ఆగస్టు 15, (జనంసాక్షి):**

ఎన్ పీడీసీఎల్ సెక్షన్ లో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న కలవేన  ఓదెలు ఉత్తమ లైన్మెన్ గా శనివారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. తను నిర్వర్తించే క్లస్టర్ పరిధిలో ఎక్కడ విద్యుత్ సమస్య వచ్చిన ఎండ, వాన అనే లెక్క చేయకుండా వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తూ ఇటు ప్రజల అటు అధికారుల మన్ననలు  అందుకున్న లైన్మెన్ ఓదెలు ఉత్తమ లైన్మెన్ గా జిల్లా స్థాయిలో ప్రశంస పత్రాన్ని అందుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.

## టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహం అందజేసిన చందనాపూర్ సర్పంచ్

**రామగిరి, ఆగస్టు 15, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శనివారం చందనాపూర్ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ నగదు బహుమతిని అందించి వారిని ప్రోత్సహించారు. స్కూల్ ఫస్ట్ వచ్చిన హాసినికి రూ. 3,000 నగదు బహుమతి, సెకండ్ వచ్చిన సుశాంత్ కు రూ.2,000 నగదు బహుమతిని సర్పంచ్  అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. క్రమంలో పాఠశాల హెచ్‌ఎం తో పాటు ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## సిరిసిల్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీ కార్యాలయాలు, పలుపాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 15 (జనం సాక్షి)**

దేశ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి జిల్లా కలెక్టరేట్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు శకటాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పోలీస్ అధికారులు నాయకులు పాల్గొన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాక్షేత్ర పాణి మున్సిపల్ కార్యాలయంలోనూ గాంధీ చౌరస్తా లోను జాతీయ జెండాను ఆవిష్కరించారు.

డిస్కో చైర్మన్ కొండూరి రవీందర్రావు స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి 80 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సిరిసిల్లలోని వివిధ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్దూరు మండల ప్రజా పరిషత్ పాఠశాలలోనూ, స్థానిక నెహ్రూ నగర్ ఎం,పి,హెచ్,ఎస్ పాఠశాలల్లోనూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు,పిల్లలు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**మంథని, ఆగష్టు15, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీలో జెండా స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంథని పట్టణానికి చెందిన దేవల్ల (గుడి) అశోక్ మున్సిపాలిటీ కార్మికులకు శనివారం నిత్యావసర సరుకులు పంపించేశారు. మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి దాదాపుగా వెయ్యి రూపాయల చొప్పున లక్ష రూపాయల పైగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ మనోహర్, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రెస్ భవనానికిస్థలము కావాలని వినతి పత్రం అందజేసిన పాత్రికేయులు

**మల్లాపూర్ ఆగస్టు15 (జనం సాక్షి)**

మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ భవన్ నిర్మించడానికి స్థలం కేటాయించాలని మల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో రామ్ చందర్ కుశనివారం రోజున వినతి పత్రంను మల్లాపూర్ పాత్రికేయులు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో స్పందించి త్వరలో భవనానికి కావలసిన స్థలాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్,తోకల ప్రవీణ్, చింతలూరి రంజిత్, మోర సతీష్, సుధాకర్ సురేందర్ పాల్గొన్నారు.





## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

ఇల్లంతకుంట జూలై 15(జనంసాక్షి )

80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే మండల శాఖ అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్ల తర్వాత మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం



**బోయిన్‌పల్లి ఆగస్టు 15 (జనంసాక్షి)**

గ్రామ ప్రజలకు తక్కువ ధరలో స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించినట్లు సర్పంచ్ నల్ల మోహన్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కేంద్రంలో గత 11 ఏళ్లుగా మూతపడిన వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.నూతనంగా ఏర్పడిన పాలకవర్గం గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించాలని సర్పంచ్ నల్ల మోహన్ దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ప్లాంట్‌కు అవసరమైన మరమ్మతులు చేయించి శనివారం ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్‌తో కలిసి సర్పంచ్, వార్డు సభ్యులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల మోహన్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తక్కువ ధరలో స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో 11 ఏళ్లుగా మూతపడి ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌ను మరమ్మతులు చేయించి తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెరుపుల చందన జలంధర్, వార్డు సభ్యులు దూస శ్రీను, వాసాల అనిత, చౌదరి శ్రీధర్, బొజ్జ నరేష్, మెరుపుల సంగీత, ఎడపల్లి లచ్చయ్య, బొద్దు రజని, కొండవేణి మల్లయ్య, అమ్మిగల్ల గోపాల్, ఆత్మ కమిటీ సభ్యుడు గుంటి తిరుపతి, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## వీణవంక లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వీణవంక,ఆగస్టు15(జనం సాక్షి)**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం 80వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించి,జెండా పండుగను వైభవంగా జరుపుకున్నారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ కుమార్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవి సుధాకర్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి,సింగల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శోభారాణి,మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,ఆయా గ్రామాల్లో స్థానిక సర్పంచ్లు జెండాను ఆవిష్కరించి, స్వీట్లు,పంపిణీ చేశారు.అనంతరం వీణవంక మండల కేంద్రంలో కేరళ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు స్థానిక బస్టాండ్ ఆవరణలో విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం ఉద్దేశించి విద్యార్థి మహమ్మద్ అబ్దుల్ రహమాన్ స్పీచ్ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శతో అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారహస్వామిని దర్శించుకున్న తహసిల్దార్

**కమాన్ పూర్, ఆగస్టు 15, ( జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల తాసిల్దార్ వాసంతి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ముస్కుల దామోదర్ దగ్గరుండి దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు రామానుజాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు పిల్లి రాజు, కుందారపు శంకర్, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సరికొత్త నిర్ణయం..!

### ఆ గ్రామంలో మద్యం అమ్మితే 50,000 జరిమానా

**మంథని, ఆగస్టు 15, (జనంసాక్షి) :**

80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమైనది. కన్నాల గ్రామంలో వచ్చే నెల ఒకటో తారీకు నుండి మద్యం అమ్మితే 50,000 జరిమానా కట్టవలసిందిగా శనివారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గట్టయ్య తీర్మానం చేశారు. ఆ తీర్మానం కాపీని మంథని పోలీస్, ఎక్సైజ్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదె దివ్య సంజీవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కృష్ణవేణి, చంద్రు పద్మ, కీర్తన, సంపత్, రజిత, అనిల్, శ్రావణ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రమేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర యూత్ సభ్యులు మహేందర్, సురేష్, వంశీ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ జెండాను ఆవిష్కరించిన నగర మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా రామగుండం నగరాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం అనేది కేవలం చారిత్రక ఘట్టం మాత్రమే కాదుని అది ప్రగతి, సామాజిక సమానత్వం , స్వయం సమృద్ధి లక్ష్యాలుగా సాగే ఒక నిరంతర ప్రయాణమని అన్నారు. ఈ ప్రయాణంలో రామగుండం నగరపాలక సంస్థ సాధిస్తున్న ప్రగతి పట్ల తాను సంతోషిస్తున్నానని అన్నారు. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ చొరవతో సమకూరిన వందల కోట్ల రూపాయల నిధులను వినియోగిస్తూ రామగుండం నగరనీ విద్య , వైద్య రంగాలతో పాటు అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నదని అన్నారు. రాబోయే రోజుల్లో మన రామగుండం నగరాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులను చేపట్టబోతు న్నామని అన్నారు. పాలకవర్గం నేటితో ఆరు నెలల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుందని అన్నారు. ఈ ఆరు నెలల ప్రస్థానం లో డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు నగరపాలక సంస్థ కమిషనర్ , అధికారులు సిబ్బందికి సంపూర్ణనీగా సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నానని అన్నారు. రామగుండం



నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఆదర్శవంతమైన ప్రగతిశీల నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ప్రజా సమస్యలు పరిష్కరించడంలో , నగరాన్ని అభివృద్ధి పథనీలో నడిపించడానికి ఇదే సహకారాన్ని ఇక ముందు కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది , మెప్మా , సిబ్బంది , నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ జన్మ దినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు . కాగా రామగుండం నగర పాలక సంస్థ లో పని చేస్తున్న 17 మంది సిబ్బందికి ఉత్తమ సేవలు అందించిననీదుకు జిల్లా కేంద్రం పెద్దపల్లి లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రశాంశా పత్రాలు దక్కాయి. తేజస్విని ( ఎ . ఇ ) , శ్రావణ్ కుమార్ ( టి పి బి ఓ ) , శ్రీ పాల్ ( యు డి ఆర్ ఐ ) , సౌమ్య ( జూనియర్ అసిస్టెంట్ ) , నరేష్ ( జూనియర్ అసిస్టెంట్ ) , శ్రీనివాస్ ( జూనియర్ అకౌంటెంట్ ) ,విజయ్ కుమార్ ( వార్డు ఆఫీసర్ ) , కుమార స్వామి ( పి ఆర్ ఓ ) , కిరణ్ కుమార్ ( కంప్యూటర్ ఆపరేటర్ ) , యుగాంత్ (కంప్యూటర్ ఆపరేటర్ ), తిరుపతి ( సానిటరి జవాన్ ) , తాజుద్దీన్ ( పంప్ ఆపరేటర్ ) , ప్రశాంత్ ( వార్డ్ అసిస్టెంట్ ) , సాగర్ ( ఎలెక్ట్రిషియన్ ) , అశోక్ ( ఆఫీస్ సబార్డినేట్ ) , రమేష్ ( ట్రాలీ డ్రైవర్ ) , తిరుపతి ( డ్రెయిన్ క్లీనర్ ) లు ప్రభుత్వ విప్ విజయ రమణా రావు , రామగుండం శాసన సభ్యులు ఎమ్ , ఎస్ . రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా అందుకున్నారు. ప్రశంశా పత్రాలు అందుకున్న వారిని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ జె. అరుణ శ్రీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



### 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వ్యాల్ల హరీష్ రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గంలోని వివిధ డివిజన్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో వ్యాల్ల హరీష్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో ఆటో యూనియన్-2 ఆధ్వర్యంలో, అలాగే ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అదేవిధంగా జీఎం ఆఫీస్?ఎస్ఎన్‌పీసీ రోడ్డ సంపత్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. గంగానగర్ మాజీ కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, ఎల్బీనగర్ మాజీ కార్పొరేటర్ అయిత శివ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ జెండా వందన కార్యక్రమాల్లోనూ వ్యాల్ల హరీష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివిధ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు ఘనంగా వందనం చేశారు.



### ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట, ఆగస్టు 15 (జనంసాక్షి):**
ఇల్లంతకుంట మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. పలుచోట్ల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.

### ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో
### ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**జమ్మికుంట,ఆగస్టు 15 (జనంసాక్షి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ కుమార్ జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొనగంటి సంపత్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగం చేయడం వలన స్వాతంత్రం సిద్ధించిందన్నారు. అలాగే రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి తమ సొసైటీ అంకిత భావంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,సొసైటీ సీఈవో వొజ్జె రవీందర్,సొసైటీ డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

### - సింగరేణి జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఏరియా-1 జియం కార్యలయములో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరైనారు. విశిష్ట అతిథులుగా ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్ కుమార్, క్వాలిటి జియం జే. వెంకటరమణ, సిఎంఓఏఐ ప్రతినిధి కోల మల్లేశం, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లగౌడ్ హాజరయి జాతి పితా పితామహత్మ గాంధీ చిత్ర పటానికె పూల మాల వేసి, కొబ్బరి కాయ కొట్టి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఎస్.అండ్.పి.సి చేపట్టిన మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించడం జరిగినది.
అనంతరం వర్షాభావ పరిస్థితి వలన ఆర్.సి.ఓఎ క్లబ్ నందు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.
ఎంపికైన ఉత్తమ ఉద్యోగుల వివరాలు:వేగోలపు శంకరయ్య టెండాల్ జీడికే-1,3 ఇన్క్లైన్. రాసమల్ల పోశం కోల్ కట్టర్, జిడికే-1,3 ఇన్క్లైన్. పెద్దెల్లి శంకర్, కోల్ కట్టర్, జీడికే-2,2ఏ ఇన్క్లైన్. పెండ్యాల రాయలింగు, ఎస్ డి ఎల్/ఎల్ హెచ్ డి ఆపరేటర్, జీడికే-2,2ఏ ఇన్క్లైన్. ఎం.డి. రజాక్ ఎక్స్ ప్లోజివ్ క్యారియర్, జీడికే-సీఎం (2, 2ఏ, 5). కాల పరశ రాములు జనరల్ అసిస్టెంట్, జీడికే-సీఎం (2, 2ఏ, 5). తుమ్మ రాజేష్, సర్ఫేస్/మైనర్ ఆపరేటర్, జీడికే-11 ఇన్క్లైన్. సితావేణి శ్రీనివాస్, ఫిట్టర్, టీఎస్ గ్రేడ్ ఢీ, జీడీకే-11 ఇన్క్లైన్. దరూరి వేణు, డిప్యూటీ సూపరింటెండెంట్, టి అండ్ ఎస్ గ్రేడ్-ఏ ఉత్తమ ఉద్యోగి వీరిని ఈ సందర్భంగా జియం గారు ప్రత్యేకముగా అభినందించారు. ఉత్తమ యస్.సి.డబ్ల్యూఎ ఉద్యోగిగా ఎంపికయిన శ్రీ కొట్టే



సుధాకర్, రామ్‌కార్/షటిల్ కార్ ఆపరేటర్, జీడికే-11 ఇన్క్లైన్ ఉద్యోగి వారిని కొత్తగూడెం ప్రధాన వేడుకలలో సన్మానించడం జరుగుతుంది
ఈ సందర్భముగా ముఖ్య అతిథి ఆర్జీ -1 జియం మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతా మరియు ఆర్జీ-1 ఏరియాలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమముల గురించి తెలియజేసారు. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భముగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయిన 9 మంది ఉద్యోగులను శాలువాలు మరియు జ్ఞాపకము బహుకరించి వారివి సన్మానించటం జరిగింది. భారతీయులంతా ఐక్యమత్యంగా కలసి మెలిసి ఉండాలని, కుల, మత, జాతి బేదాలు లేకుండా భారతీయులంత ఒకటే అనే సిద్దాంతం ముందుకు సాగాలని, త్వరలోనే దేశం కూడా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ ఔన్నత్యాన్ని నలువైపుల చాటడానికె ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని, అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కష్టపడి, అంకిత భావంతో, కలసి మెలసి పనిచేసి రక్షణతో ఉత్పత్తి సాధించి, దేశ ప్రగతిలో మన వంతు కర్తవ్యాన్ని చాటుకోవాలని వారు తెలియజేస్తూ అందరికే 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.
అనంతరం వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాల కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇందులో సింగరేణి హైస్కూల్, సెక్టార్ హార్ట్ హైస్కూల్, ఆపిల్ కిడ్స్, సెంట్ పాల్ హైస్కూల్, శ్రీరామ హైస్కూల్, వివేకానంద స్కూల్, జెడ్.పి గర్ల్స్ హై స్కుల్, వాసవ్య, విద్యార్థులు పాల్గోన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ రంగు శ్రీనినివాస్, ఎస్ఓటు జిఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏరియా ఇంజనీరు రాజాజీ, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏజెంట్స్ చిలక శ్రీనివాస్, యల్ రమేష్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజీఎం ఫారెస్ట్ కర్ణ, ఏరియ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, డి.వై.పిఎం వేణు, సినియర్ పీఓ లు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, అన్ని గనుల మేనేజర్లు, ఫిట్ సెక్రటరీలు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

### - ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్, కమిషనర్



**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :** ఈనెల 17న దాదాపు 250 కోట్ల తో, వివిధ అభివృద్ధి పనుల కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో ఈనెల 17న దాదాపు 250 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు,పర్యటనలో భాగంగా భారీ బహిరంగ జరిగే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ టి రమేష్ రెండో వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందిచే జూనియర్ కళాశాల మైదానాన్ని చదును చేయించారు. దాదాపు 6000 మందికి అను కూలంగా ఉండే విధంగా స్టేజి కార్యక్రమాలు చేస్తున్నారు .పెద్దపల్లి నియోజకవర్గమే కాకుండా ఇతర నియోజకవర్గాల నుండి వస్తున్న ప్రజలకు అన్ని వసతులను ఏర్పాటు చేసే విధంగా పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్ద పెల్లి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న మంత్రులకు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## స్టేట్ టాపర్‌కి నగదు ప్రోత్సాహం

### - అందించిన సర్పంచ్ మహమ్మద్ మోహీజ్




**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు మోడల్ స్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ మోహీజ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామానికి చెందిన ఇంటర్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచిన రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని కడారి రిష్మితకు రూ. 5వేల నగదు బహుమతిని అందించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కడారి రిష్మిత లాగా మిగతా విద్యార్థులందరూ కూడా కష్టపడి చదివి ర్యాంకులు సాధించి స్కూల్‌కి వారి తల్లి తండ్రులకు ,గ్రామానికి పేరు ప్రతిష్ఠతలు తీసుకువచ్చి మంచి భవిష్యత్తును సాధించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఒక యువ సర్పంచ్‌గా నేను ఎల్లపుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెందోట రాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్, పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్,ఎండీ ఆరీఫ్,కర్నె శ్రీలత - శ్రీనివాస్,నీలం అరుణ - లక్ష్మణ్,కారుపాకల నరేష్, మ్యాడారం అర్చన - అనిల్,సిరికొండ పల్లవి - సాయితేజ్,రాగం స్వప్న - రవి,సామంతుల సుజాత - తిరుపతి,చంద అనిల్,మామిడి శ్రవణ్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం మరియు గ్రామస్తులు యామ రాజనర్సు,మాడిషెట్టి శ్రీనివాస్, ఎడవెల్లి కనకయ్య ,ఉపాద్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**వేములవాడ, ఆగస్టు 15 (జనంసాక్షి):**
వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐ జె యు) ఆధ్వర్యంలోఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాపల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జయంత్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పుల్కం రాజు, పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ వీరప్రసాద్, రాజన్న ఆలయంలో ఈవో రమాదేవి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరులు స్వాతంత్ర్య సమరంలో దేశం కోసం కుల, మత,వర్ణ తేడాలు లేకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అమరవీరుల ఆశయ సాధన కోసం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ టి యు డబ్ల్యూ జే,(ఐ జే యు) కార్యవర్గసభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## విశిష్ట సేవలకు గాను ప్రశంసా పత్రాలు

సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :



వృత్తి ధర్మంలో అత్యుత్తమ సేవలు అందించి, ఆదర్శంగా నిలుస్తున్న పలువురికి 80,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రాలను అందజేశారు. సుల్తానాబాద్, సీఐ రంజిత్ రావుకు, అదనపు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ రెడ్డికి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్లో కార్యదర్శిగా పనిచేస్తున్న నారా మనోహర్, మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్, ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ రాయుడు, కంప్యూటర్ ఆపరేటర్,శివ కుమార్, సువర్ణ, కుమ్మరి సతీష్, ఎంపీఓ మౌనిక, ఏ డి ఈ రామస్వామి, పంచాయతీ కార్యదర్శి సుద్దాల సాగర్,కు విశిష్ట సేవలు అందించినందుకు గాను,రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,సీఐ రంజిత్ రావుకు, అశోక్ రెడ్డికి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా,నారా మనోహర్,తదితరులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రశంస పత్రాలతో తమకు బాధ్యత మరింత పెరిగిందని,విధి నిర్వహణలో మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.

## తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ డే క్రికెట్ పోటీలు



**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :**
మండలం లోని కాట్నపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్,తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో, కాట్నపల్లి గ్రామ యువ క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, రాజకీయ నాయకులకి వన్డే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం తోపాటు,సీనియర్ నాయకులు కల్వల శ్రీనివాస్,శ్రీరాములు యాదవ్, ఒరే అజయ్ యాదవ్,కృష్ణ చారి, మ్యకల మల్లయ్యా, ఉమ్మెత్తల సంపత్ రెడ్డి,శ్రీపతి శ్రీనివాస్,దాసరి అనిల్,స్వామి,శ్రీనివాస రావు,ప్రవీణ్ రెడ్డి, ఉండటీ అశోక్, కల్వల కిరణ్, అరవింద్,యువ క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, యువత సీనియర్స్ అందరిని ఉత్సాహపరిచే విధంగా ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.యువతను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని మనోజ్ గౌడ్ తెలిపారు.



# మండలంలో అంబరాన్నంటిన 8వ స్వాతంత్ర్య సంబరాలు

- దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు
- సంబరాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు
- రెపరెపలాడిన జాతీయ జెండాలు





**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :**
మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకేలా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే మండలంలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు వివిధ, స్వాతంత్ర్య సమరయోధుల దేశ నాయకుల వేషధారణలతో పాటు భారతమాత వేషధారణలో డప్పు చప్పుల మధ్య జాతీయ జెండాలను చేత భూనీ పట్టణంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఉదయం పోలీస్ స్టేషన్ లో సిఐ పొన్నమనేని రంజిత్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవం వందనం నిర్వహించారు. ఎస్ఐ చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొనగా దేశ ఔన్నత్యం గురించి త్యాగధానుల గురించి పోలీసు లకు సీఐ వివరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు బిరుదు రాజమల్లు విగ్రహం వద్ద, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ టి రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాత జెండా సమీపాన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత జెండాను ఎగురవేశారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, ట్రాన్స్కో కార్యాలయంలో ఏ,డి. పి రామస్వామి, వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నెహ్రూ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మండలంలోని సింగిల్ విండో కార్యాలయాలలో చైర్మన్ లు సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో శ్రీగిరి శ్రీనివాస్, చిన్నకల్వల లో,గౌరవెల్లి మురళీధర్ రావు, సుద్దాలలో అన్నెది భాస్కర్ రెడ్డి, కనుకుల లో చిలుక సతీష్, గర్రెపల్లిలో కల్లేపల్లి జానీ జాతీయ జెండా ఆవిష్కరించగా వైస్ చైర్మన్ బండారి రమేష్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంటెంట్ రమాదేవి, గర్రెపల్లి పీహెచ్సీలో పిహెచ్ఎన్ సౌందర్య, మినీ కలెక్టరేట్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ జాతీయ జెండా ఎగరవేయగా, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్,తో పాటు, సబ్ రిజిస్టర్ బాకం ఓం ప్రకాష్ యాదవ్, డిప్యూటీ తహసిల్దార్ శంకర్ మున్సిఫ్ కోర్టులో జడ్జ్ దుర్గం గణేష్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం కనకయ్య, లతోపాటు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు నామని రాజిరెడ్డి నారాయణ రావుపల్లి గ్రామపంచాయతీలో జెండా ఆవిష్క రించారు. గర్రెపల్లిలో సర్పంచ్ వీర గొని రమేష్ గౌడ్, రేగడి మద్దికుంటలో బోయిని లావణ్య శ్రీని వాస్, అల్లిపూర్ లో సర్పంచ్ కోదాటి సాయికిరణ్, మంచరామి లో సర్పంచ్ ఉప్పు లక్ష్మి, గట్టేపల్లిలో సర్పంచ్ గుండేటి దేవేందర్, నీరుకులలో సర్పంచ్ కాంపల్లి సతీష్, జాతీయ జెండాలను ఆవిష్కరిం చారు. మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,రెండవ వార్డులో కౌన్సిలర్ గాజుల రాజ మల్లయ్య, మూడవ వార్డులో కౌన్సిలర్ కందునూరి సమత, తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ తొ ్రికొండ ప్రభాకర్, 13వ వార్డులో కౌన్సిలర్ సిద్ధ తిరుపతి, 14వ వార్డులో వేగోళం పద్మ అబ్బయ్య





గౌడ్, 15వ వార్డులో గాదాసు మంజుల, ఐదవ వార్డులో కౌన్సిలర్ గరిగే శోభారాణి, 8వ వార్డులో కౌన్సిలర్ చింతల రాజు, ఆరవ వార్డులో కౌన్సిలర్ భాకం సాయికిరణ్, రైస్ మిల్ అసోసియేషన్ లో అధ్యక్షులు పురుషోత్తం రావు తదితరులు జాతీయ జెండాలు ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ పబ్లిక్ పాఠశా లలో కరస్పాండెంట్ డైరెక్టర్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్, ?రళ మోడల్ పాఠశాలలో సిజ్జు ఎస్ నాయర్ విజ్ఞాన్ పాఠశాలలో రెస్పాండెంట్ బుచ్చి ఒడ్డి, న్యూ హరి జోన్ పాఠశా లలో స్వప్న,జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు,నాయకులు ప్రజలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.



## పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో రెప రెపలాడిన జాతీయ పతాకం

**- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య**

**పెద్దపల్లి,ఆగస్టు 15(జనంసాక్షి) :**
80వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులకు, మరియు సిబ్బందికి, 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు మనకు స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది మహానుభావులు ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధి కొరకు మున్సిపల్ పాలకవర్గం పని చేస్తుందని కోరుకుంటూ ఈకార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ఆకుల వెంకటేష్ కి, నాతోటి కౌన్సిలర్లకు మరియు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, ఓబీలు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది మరియు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన గుర్రాల మల్లేశం



**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :**
80వ,స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, బిజెపి సీనియర్ నేత మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ,సందర్భంగా గుర్రాల మల్లేశం ముదిరాజ్ మాట్లాడుతూ బ్రిటిష్ కబంధ హస్తాల నుండి విముక్తి కల్పించిన స్వాతంత్ర పోరాట సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. నేటి యువత స్వాతంత్ర్య సమరయోధులను పూర్తిగా తీసుకోవాలని గుర్రాల మల్లేశం సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి సతీష్, డైరెక్టర్లు కనుకయ్య, శ్రీనివాస్, రవి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ

సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్న జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మినీ కలెక్టరేట్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి బసీరుద్దీన్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావ్, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, సబ్ రిజిస్టర్ భాగం ఓం ప్రకాష్ యాదవ్ తదితరులు విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమ సమరంలో అమరులైన స్వాతంత్ర యోధులను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట అమరుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం కావాలని వక్తలు సూచించారు.





## జాతీయ జెండాను ఆవిష్కరించిన అల్లిపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్

**- సమరయోధుల త్యాగాలే నేటి స్వాతంత్ర్యం**

**సుల్తానాబాద్,ఆగస్టు 15(జనంసాక్షి) :**
స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ సమానత్వ స్వాతంత్ర్యమని అల్లీపూర్ సర్పంచ్ కోదాటి సాయికిరణ్ అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోదాటి సాయికిరణ్ మాట్లాడుతూ బ్రిటిష్ రాబందుల కబంధ హస్తాల నుండి, పోరాటాల ద్వారా విముక్తి కల్పించి తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల ను స్మరించుకొని నేటి యువత ఆదర్శంగా నిలవాలన్నారు. జెండావిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీరుకుల్ల లో అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు

**- సర్పంచ్ కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో**



సుల్తానాబాద్,ఆగస్టు15(జనంసాక్షి) : మండలంలోని నీరుకుల్ల గ్రామంలో, సర్పంచ్ కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య సంబరాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల, భరతమాత వేషధారణతో ఆకట్టుకున్నారు. సర్పంచ్ కాంపల్లి సతీష్ విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు విద్యార్థులకు సంబంధించిన ఇతరత్రా వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సతీష్ తో పాటు వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుృనీలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.